Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

P.V.Narayana
: (S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 114 విశాఖపట్నం, 10 ఫిబ్రవరి 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

పీవీకి భారత రత్న - జీవీఎల్ హర్షం

శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం పూర్వ దేశ ప్రధాని, తెలుగు బిడ్డ దేశ ప్రజలందరూ గర్వించే, గౌరవించే పీవీ నరసింహారావు గారికి భారతరత్న అవార్డుని ప్రదానం చేయడం జరిగింది.

ఇది భారతీయులందరూ, ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ కూడా గర్వించదగ్గ అంశం.

ప్రధాని నరేంద్ర మోడీ గారు పార్టీలతో సంబంధం లేకుండా వేరే పార్టీకి చెందిన అనేకమందినీ ఇంతకుముందు గుర్తించి వారిని గౌరవించడం జరిగింది.

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇవ్వనటువంటి గౌరవాన్ని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారికి భారతరత్న అవార్డు ద్వారా ఇవ్వడం, ప్రధాని నరేంద్ర మోడీ గారు పివి నరసింహారావు గారి పట్ల చూపిన గౌరవానికి, అభిమానానికి ఒక

(మిగతా 2లో)

సమ్మోహితుల్ని చేసిన సామవేదం హనుమద్ వైభవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని ఎంవీపీ కాలనీలో ఏడురోజుల పాటు కొనసాగనున్న హనుమత్ వైభవ ప్రవచనాలను ప్రఖ్యాత ప్రవచన సార్వభౌమ శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గురువారం సాయంత్రం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. హనుమాన్ చాలీసాను సంపూర్ణ వివరణాత్మకంగా హనుమత్ వైభవంగా విడమర్చి చెప్పే ప్రవచన పరంపర తొలిరోజు అత్యంత హృద్యంగా కొనసాగింది.

రామాయణం యొక్క వైశిష్ట్యాన్ని, శ్రీరామచంద్ర ప్రభువు ఆచరించి చూపించిన ఆదర్శ మార్గాన్ని, కలికాలపు సమకాలీన సమాజం దానిని ఏ విధంగా అర్థం చేసుకొని అన్వయించుకోవాలో తెలిపే మహత్తర ప్రక్రియను శ్రీ షణ్ముఖశర్మ తన తేనెలొలుకు భాషణలో ప్రవచిస్తుంటే సభలో ఆధ్యాత్మికపరమైన అమృతమే కురిసింది. భక్తజనవాళి ఆనందోత్సాహంతో శ్రీరామచంద్రుని మనస్సులో నిలిపి రామకథ ద్వారా ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకునే భక్తి భావనకు శ్రీకారం చుట్టారు.

హనుమద్భక్తుడైన తులసీదాసు రామాయణం రచించడంతో పాటు హనుమాన్ చాలీసా ద్వారా సాక్షాత్తూ ఆంజనేయస్వామిని సాక్షాత్కారం చేసుకున్న వైనాన్ని వివరిస్తూ శ్రీ గురుచరణ సరోజ రజ నిజ మన ముకుర సుధారి.... అంటూ అద్దంలాంటి మనస్సును శ్రీగురుచరణులైన ఆంజనేయ స్వామి పాద ధూళి అనే పుప్పొడి రేణువులతో శుభ్రం చేసుకొని "వరణౌ రఘువర విమల యశశో దాయక ఫలచారి" అంటూ రఘురాముడి యశస్సును వర్ణించే దోహాను (పద్యం) ప్రారంభించి సభికుల హృదయాలలో ఆనందజ్యోతిని వెలిగించారు. శుక్రవారం నుండి షణ్ముఖ శర్మగారి హనుమద్వైభవ ప్రవచనామృతాన్ని విడవకుండా గ్రోలేందుకు మనస్సును కోటి ఆశలతో నింపుకున్న భక్తుడు గురువారం నాటి మొదటిరోజు ప్రవచనాన్ని నెమరువేసుకుంటూ నిష్క్రమించారు.

ప్రఖ్యాత వేదాంగజ్యోతిష్య పండితులు కందాళ శ్యామ్, వారి సతీమణి అరుణాగాయత్రి గార్లచే గడచిన సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నిర్వహించబడుతున్న ఆధ్యాత్మిక సప్తాహం

(మిగతా 2లో)

ప్రధానితో జగన్ సుదీర్ఘ చర్చలు

ఏపీలో ఎన్నికల వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఢిల్లీ కేంద్రం లెక్కలు మారుతున్నాయి. ఏపీలో ఎన్నికల పొత్తుల్లో తాజా పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. టీడీపీ తిరిగి ఎన్డీఏలోకి ఎంట్రీ ఖాయమని భావిస్తున్న వేళ సీఎం జగన్‌కు ఢిల్లీ నుంచి వచ్చిన పిలుపు మేరకు ఆయన శుక్రవారం ప్రధానితో సమావేశమయ్యారు. సుదీర్ఘ భేటీలో ఏపీకి చెందిన పాలనా అంశాలతో పాటు రాజకీయ అంశాలపైన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ భేటీతో కేంద్రం కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

మారుతున్న లెక్కలు: ఏపీలో టీడీపీ తిరిగి బీజేపీతో జత చేరేందుకు రంగం సిద్ధమైంది. ఇదే సమయంలో ఢిల్లీ నుంచి సీఎం జగన్‌కు పిలుపు వచ్చింది. మధ్యాహ్నం ప్రధాని మోదీతో సీఎం జగన్ సమావేశమయ్యారు. దాదాపు గంటన్నార పాటు సమావేశం కొనసాగింది. ఏపీకి సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ నిధుల గురించి ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదలపై నిర్ణయం తీసుకోవాలని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారని తెలుస్తోంది. దీనికి ప్రధాని

(మిగతా 2లో)

స్వామినాథన్‌కూ భారత్ రత్న: మోదీ ప్రకటన

విజయవాడ, (పీఐబీ): హరిత క్రాంతిలో కీలక భూమికను పోషించారని ప్రసిద్ధి చెందిన డాక్టర్ శ్రీ ఎమ్.ఎస్ స్వామినాథన్‌కు అత్యున్నత పౌర పురస్కారం 'భారత్ రత్న' ను కట్ట బెట్టడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ మాధ్యంలో శుక్రవారం తెలియజేశారు.

డాక్టర్ ఎమ్.ఎస్ స్వామినాథన్ యొక్క దూరదృష్టి నాయకత్వం భారతదేశంలో వ్యవసాయం యొక్క రూపురేఖలను మార్చడం ఒక్కటే కాకుండా దేశ ఆరోగ్య భద్రతకు మరియు సమృద్ధికి కూడాను పూచీ పడింది అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రధాన మంత్రి ఎక్స్ మాధ్యంలో నమోదు చేసిన ఒక సందేశంలో

"మన దేశంలో వ్యవసాయానికి మరియు రైతుల సంక్షేమానికి డాక్టర్ ఎమ్.ఎస్ స్వామినాథన్ అందించి నటువంటి మహత్తరమైన తోడ్పాటుకు గుర్తింపు గా 'భారత్ రత్న' ను భారత ప్రభుత్వం ఆయనకు కట్టబెడుతోంది అనే విషయం ఎంతో ఆనందాన్ని ఇచ్చే విషయం. ఆయన నవాళ్ళతో నిండిన కాలంలో వ్యవసాయంలో భారతదేశం స్వయం సమృద్ధిని సాధించడంలో ఆయన మహత్వ పూర్ణమైనటు వంటి పాత్రను పోషించారు, అంతేకాక భారత దేశంలో వ్యవసాయాన్ని అధునీకరించే దిశలో ఉత్కృష్ట ప్రయాసలు చేశారు. మేం ఒక నూతన ఆవిష్కర్తగా మరియు సంరక్షకునిగా ఆయన యొక్క అమూల్యమైన కార్యాలను గుర్తిస్తాం. మరి అనేక మంది విద్యార్థులను జ్ఞానార్జనకై, ఇంకా పరిశోధనకై ప్రోత్సహించినటు వంటి విషయాన్ని కూడాను మేం గుర్తించాం. డాక్టర్ ఎమ్.ఎస్ స్వామినాథన్

(మిగతా 2లో)

పీవీకి భారతరత్న ఇవ్వడంపై మోదీకి స్వామీజీ ప్రశంస



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారతరత్నగా కేంద్రం గుర్తించడం పట్ల విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి హర్షం వ్యక్తం చేసారు. పీవీతో పీఠానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఒక ప్రకటన విడుదల చేసారు. భారతరత్నగా పీవీని గుర్తించడం మోదీ గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. మోదీ

(మిగతా 2లో)

అట్టహాసంగా అడుదాం - ఆంధ్ర క్రీడా సంబరాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు విశాఖ వేదికగా శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 26 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు, అధికారులు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో బెలూన్లను ఎగురవేసి రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి ఆర్.కె. రోజా క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా శాప్ చైర్మన్

(మిగతా 2లో)

ఆంధ్రా యువతకు అవకాశాల వేదిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యువతకు చక్కటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, వారికి ఉజ్వల భవిష్యత్తును అందించాలన్నదే లక్ష్యంగా పల్సస్ గ్రూప్ సీఈవో డా॥ గేదెల శ్రీనుబాబు ఆధ్వర్యంలో యువశక్తి సదస్సు ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. యువతలో స్ఫూర్తిని నింపేందుకు నిర్వహించ తలపెట్టిన ఈ సదస్సులో పెట్టుబడులు, ఆవిష్కరణలలో సుదీర్ఘ అనుభవం ఉన్న డా॥ శ్రీనుబాబు ఉత్తేజకర ప్రసంగం అందించారు. విశాఖపట్నం సిరిపురంలోని గురుజాడ కళాక్షేత్రం ఈ సదస్సుకు వేదికగా నిలిచింది. ఈ సదస్సు ముఖ్యంగా యువత ముందున్న సవాళ్లను పరిష్కరించడం, అలాగే పారిశ్రామిక పురోగతి, భవిష్యత్ ఉపాధి అవకాశాలను ప్రదర్శించడం ద్వారా విశాఖతో పాటు ఆంధ్రా యువతకు సాధికారత

కల్పించడం లక్ష్యంగా సాగింది.

ఈ కార్యక్రమంలో 10,000 మంది ఇంజనీరింగ్ మరియు వివిధ డిగ్రీ హోల్డర్లు పాల్గొన్నారు. గత 12 సంవత్సరాలలో, ఆశ్చర్యపరిచే విధంగా 5 మిలియన్ల (50 లేనివి) డిగ్రీ హోల్డర్లు ఉద్యోగ అవకాశాల కోసం ఆంధ్రప్రదేశ్ నుండి వలస పోయారు. ఆంధ్రప్రదేశ్లో నుండి 40 లక్షల మంది (4 మిలియన్లు) ఐటీ మరియు సాఫ్ట్వేర్ నిపుణులు వస్తే, ఆంధ్రప్రదేశ్లో 40,000 కంటే తక్కువ మంది ఉన్నారని, ఈ దుస్థితికి కారణం రాజకీయనాయకులు అని పల్సస్ గ్రూప్ సీఈవో డాక్టర్ గేదెల శ్రీనుబాబు తెలిపారు.

డా॥ శ్రీనుబాబు ఇంత వరకు, 5 యువశక్తి సదస్సులు మరియు 5 రైతు సదస్సులను నిర్వహించి, 50 లక్షల మంది (5 మిలియన్లు) మందికి చేరువై ప్రభావితం చేసారు. ఆంధ్రప్రదేశ్ అంతటా 4 కోట్ల (400 మిలియన్లు) మంది ప్రజలను చేరుకోవాలనే లక్ష్యంతో రాబోయే 50 రోజుల్లో అదనంగా 10 యువశక్తి సదస్సులు మరియు 10 రైతు సాధికారత సదస్సులను నిర్వహించే

(మిగతా 2లో)

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

పరమ గురువుల దివ్యాశీస్సులతో

కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్మానీ దాదాజీ
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ ఇ.కె.గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు

శ్రీరామ షడక్షరపూర్వక హనుద్వైభవ మహాయాగం
మరియు
హనుమద్వైభవ ప్రవచనములు
సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి
"బ్రహ్మ శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారిచే

ఎబిసి పార్క్, (శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన), సెక్టార్-6, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్టణం నందు

తేదీ: 8-2-24 నుండి 14-2-24 వరకు
ప్రతిరోజు సాయంత్రం గం॥6.30 నుండి గం॥8.30 వరకు
"హనుమద్వైభవ ప్రవచనములు" (హనుమాన్ చాలీసా వ్యాఖ్యానంతో) నిర్వహించబడును
ప్రతి రోజు సాయంకాలం గం॥5.30 నుండి 6.15 వరకు "సాంస్కృతిక కార్యక్రమములు" జరుగును

సాంస్కృతిక కార్యక్రమములు

8-2-24 శ్రీమతి రత్నమాల బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
9-2-24 శ్రీమతి మానం లక్ష్మి బృందంచే "కోలాటం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమన్మీర్తనలు)
10-2-24 శ్రీమతి కొడుకుల కృష్ణవేణి బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
11-2-24 శ్రీ ఆకొండి వేంకటరావు బృందంచే "భక్తి సంగీతము"
12-2-24 శ్రీమతి కల్పన (మద్రాస్) చే "కూచిపూడి నృత్యం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమన్మీర్తనలు)
13-2-24 శ్రీ దుర్గారావు చే "భక్తి సంగీతము"
(శ్రీ ఎం.ఎస్ రామారావు విరచిత "సుందరకాండ")
14-2-24 శ్రీ చైతన్య బ్రదర్స్ బృందంచే భక్తరామదాసు కీర్తనలు "భక్తి సంగీతము"

గమనిక : ప్రతి రోజు
ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు
విశేష పూజా కార్యక్రమములు నిర్వహింపబడును.
కార్యక్రమ వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్టణం.

వివరాలకు: శ్రీమతి అరుణ గాయత్రి
సెల్: 9160885953

ఇట్లు
శ్రీ డి.శ్రీనివాస్
శ్రీ వి.వి.ఆదినారాయణ మూర్తి
ఆహ్వాన సంఘం

పల్లెకు పోదాం - ప్రచారం చేద్దాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు పేర్కొన్నారు. లాసన్స్ బే కాలనీలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు రేపటికి పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9,10,11 తేదీల్లో లబ్దిదారులను కలిసి పథకాలు వివరిస్తారు అని పేర్కొన్నారు.

స్వచ్ఛ భారత్, ఏపీఎంపై పక్కా ఇళ్ళు, వంటి పథకాలు మీద ప్రచారం చేస్తాము అన్నారు. మొత్తం 18 రకాల కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. సంఘ్ పరంగా పార్టీ పటిష్ఠత కోసం కృషి చేస్తాము అన్నారు. భారత్ బ్రాండ్ పేరిట కేంద్రం నాణ్యమైన బియ్యం రూ.29 కి, చేనగ పప్పు 60 కి, గోధుమ పిండిను రూ.26కి ఇస్తున్నారు అని గుర్తు చేశారు. అంగన్వాడీల ద్వారా బాలింతలకు నగదు ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. రైల్వే జోన్ కోసం ముడతర్లేవ ముంపు ప్రాంతాలను కేటాయించడం అన్యాయం అన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా కేంద్ర పథకాలు గురించి ప్రచారం చేస్తాము అన్నారు. విశాఖపట్నం అభివృద్ధికి కేంద్రం ఎంతగానో కృషి చేసింది అని పేర్కొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తాము అన్నారు. మీడియా సమావేశంలో బీజేపీ విశాఖ జిల్లా లీగల్ సెల్ కో కన్వీనర్ డీవీఎస్ఎల్ అరుణ కుమారి, జిల్లా మీడియా ప్యానెలిస్ట్ సేనాపతి మహేశ్ పాల్గొన్నారు.

ఆశలపై ప్రభుత్వ వైఖరి మారాలి-సిఐటియు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): ఆశా కార్యకర్తలపై పోలీసులను ఉపయోగించి చలో విజయవాడ కార్యక్రమాన్ని అణిచివేయడానికి అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ విజయవాడలో వేలాది మంది ఆశాలు చేరుకుని నిరసన వ్యక్తం చేసారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడు నాయుడు అన్నారు. శుక్రవారం అక్రమ అరెస్టులకు నిరసనగా రాంబిల్లి తహశీల్దారు కార్యాలయం వద్ద ఆశాలతో నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అని కూడా చూడకుండా అత్యంత దుర్మార్గంగా పోలీసులు రోడ్లపైన ఈడ్చి, మగ పోలీసులచే అరెస్టులు చేయించడం చాలా అన్యాయమని, పోలీసులతో ఉద్యమాలను ప్రభుత్వం ఆపాలను కోవడం అత్యంత దుర్మార్గమని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఆశాలు పి. మంగ, రమణమ్మ, సూకరత్నం, కాశీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శనివారం 10-02-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
పుష్య మాసం

తిథి : శు. పాడ్యమి తె. 03.30
నక్షత్రం : ధనిష్ఠ రా. 11.04
వర్జ్యం : తె. 05.46 ల 07.05

జిల్లాలో నేటి నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ పర్యటన

విజయనగరం: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం జిల్లాకు చేర్చారు. మంత్రి 9న సాయంత్రం 5 గంటలకు నగరంలోని తన నివాసం చేరుకుంటున్నారు. 10న శనివారం ఉదయం 10 గంటలకు చీపురుపల్లి చేరుకుని గ్రామ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య పనులపై సమీక్ష నిర్వహిస్తారు. 12 గంటలకు రావివలస చేరుకొని గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.00 గంటలకు తెట్టంగి చేరుకొని సైతభరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, వెల్నెస్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రం విశాఖ బయలుదేరి వెళ్లనున్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

పీవీకి భారత రత్న- జీవీఎల్ హర్షం

తెలుగు వాడిగా గర్విస్తున్నాను.

దేశం ఆర్థికంగా విచ్ఛిన్నమైన పరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 1991 నుంచి 1996 వరకు ప్రధానిగా పీవీ గారు తన హయాంలో దేశంలో ఆర్థిక సంస్కరణల ద్వారా ఊహించని మార్పులు తీసుకురావడం జరిగింది.

భారత రాజకీయ చరిత్రలో విశిష్టవ్యక్తిగా, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ విదేశాంగ మంత్రిగా, ప్రధానమంత్రిగా వారు చేసిన సేవలు మరువలేనివి, మరువరానివి.

శుక్రవారం రాజ్యసభలో చైర్మన్ పీవీ గారికి భారతరత్న అవార్డు ప్రకటించినప్పుడు కాంగ్రెస్ సభ్యులు స్పందించకపోవడం, కనిసం తమ సంతోషభావాన్ని, హర్షాన్ని సైతం తెలియ చేయక పోవడం ఆశ్చర్యాన్ని, బాధను కలిగించింది.

కాంగ్రెస్‌లో కేవలం ఒక్క కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వాలన్న వారి కుత్సిత ఆలోచన చాలా తప్పు.

దేశ అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి ఒక మహనీయుడు అయిన పీవీ నరసింహారావు గారికి ఇటువంటి అవార్డు ప్రసాదించడం నిజంగా దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా తెలుగువారికి ఎంతో గౌరవం.

పీవీ చేసిన సేవల్ని స్మరిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన ఈ గౌరవం చాలా మెచ్చుకోదగినదనీ తెలియజేస్తూ ప్రధానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని జీవీఎల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

సమ్మోహితుల్ని చేసిన సామవేదం హనుమద్ వైభవం

గురువారం ఉదయం ఎంవీ భద్రం పార్కులో భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది. ఏడురోజుల పాటు వివిధ రకముల వ్రతములతో భక్తులను పునీతులు చేసే హయగ్రీవవ్రతం గురువారం నిర్వహించగా, శుక్రవారం నాడు వీరరాఘవవ్రతం అత్యద్భుతంగా నిర్వహించారు. శనివారం నాడు శ్రీ వేంకటేశ్వర వ్రతం, ఆదివారం నాడు సత్యనారాయణ స్వామి వ్రతం, సోమవారం లక్ష తమలపాకులతో హనుమదర్చన, మంగళవారం నాడు హనుమద్వ్రతం, బుధవారం పూర్ణాహుతితో ఉదయపు పూజల కార్యక్రమం సమాప్తమవుతుంది.

10వ తేదీ శనివారం పుత్రకామేష్టి హోమం, 11వ తేదీ ఆదివారం ఉచితంగా 14 సంవత్సరములలోపు అర్హత గల పటువులకు ఉపనయన సంస్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. వేదాధ్యయనం చేసే వారికి ప్రాధాన్యత లభిస్తుంది.

శని, ఆది, సోమ, మంగళ, బుధవారములలో భద్రం పార్కు వెనుకగల ఏబీసీ పార్కు (సెక్టార్-6, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నం) సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారి హనుమద్వైభవ ప్రవచనం కొనసాగుతుంది. భక్తులంతా ఈ అవకాశాన్ని ఉచితంగానే సద్వినియోగం చేసుకోగలరని అరుణాచలుడి తెలియజేశారు.

ప్రధానితో జగన్ సుదీర్ఘ చర్చలు

సానుకూలంగా స్పందించినట్లు విశ్వసనీయ సమాచారం. పోలవరం ప్రాజెక్టు పెండింగ్ నిధులతో పాటుగా అదనపు నిధుల విడుదల పైన మరోసారి సీఎం ప్రస్తావించగా వీటి విడుదలకు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

కీలక నిర్ణయాలు: తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేసిన విద్యుత్‌కు సంబంధించి బకాయిల క్లియరెన్స్, కేంద్ర వాటా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన పన్ను చెల్లింపులు చేయాలని జగన్ ప్రధాని మోడీని కోరినట్లు సమాచారం. ఏపీఎండీసీ కింద ఏర్పాటయ్యే ప్లాంట్లకు ముడి ఖనిజం ఇచ్చేలా కేంద్ర గనుల శాఖకు ఆదేశాలు ఇవ్వాలని, ఏపీ పారిశ్రామిక శాఖకు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సబ్సిడీ బకాయిల క్లియరెన్స్ పైనా సీఎం జగన్ ఈ భేటీలో ప్రధానిని కోరినట్లు సమాచారం. అయితే, టీడీపీ అధినేత చంద్రబాబుతో భేటీ తరువాత జగన్‌కు పిలుపు రావటం ద్వారా బీజేపీ నేతల రాజకీయం అంతుచిక్కుబడి లేదు. రెండు పార్టీలకు సమ దూరం ఉంటూనే సంకేతాలు ఇచ్చేందుకు ఈ భేటీకి ఆహ్వానించినట్లు ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం సాగుతోంది.

ఏం జరగనుంది: జగన్ కు పొలవా పరంగా వెనులుబాటు కలిగించే నిర్ణయాలను కేంద్రం వచ్చే వారం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. ముందుగా అరగంట సమయం ఈ ఇద్దరి భేటీకి ఖరారు చేసారు. అయితే, గంటకు పైగా ఇద్దరి మధ్య చర్చలు జరిటంత ఈ భేటీకి మరింత ప్రాధాన్యత పెరిగింది. ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జగన్ సమావేశమయ్యారు. ఏపీకి ఆర్థికంగా దక్కాల్సిన ప్రయోజనాల పైన చర్చించినట్లు తెలుస్తోంది. దీంతో, ఇప్పుడు ఈ భేటీ ప్రభావం టీడీపీ తిరిగి ఎన్డీఏ లో చేరే అంశం పైన ఉంటుందా పొత్తు భాయం అవుతుందా లేక బీజేపీ నాయకత్వ ఆలోచనల్లో మార్పు వచ్చిందా అనేది ఇప్పుడు బీజేపీ, టీడీపీతో పాటుగా జనసేనలో ఉత్కంఠ పెంచుతోంది.

స్వామినాథన్‌కూ భారత్ రత్న: మోదీ ప్రకటన

యొక్క దూరదృష్టి నాయకత్వం భారతీయ వ్యవసాయ రూపురేఖలను మార్చివేయడంతో పాటుగా దేశ ఆహార భద్రతకు మరియు సమృద్ధికి కూడాను పూచీ పడింది. ఆయన ఎటువంటి వ్యక్తిగా ఉండేవారు అంటే ఆయనతో నాకు చాలా సన్నిహిత పరిచయం ఉండిపోతే నేను ఎల్లప్పుడూ ఆయన యొక్క దృష్టికోణాన్ని మరియు ఆలోచనల నుం గొరవించాను." అని పేర్కొన్నారు.

పీవీకి భారతరత్న ఇవ్వడంపై మోదీకి స్వామిజీ ప్రశంస

నిర్ణయం రాజకీయాలకు అతీతంగా ఉందని ప్రశంసించారు. ప్రస్తుత రాజకీయాల్లో ఇలాంటి నిర్ణయాలు మోడీ ప్రభుత్వానికే సాధ్యమని అభినందించారు. అయోధ్య కోసం పోరాడిన జాతీయ నేతల్లో పీవీ ఒకరని ఈ కారణంతోనే పీవీని మోడీ ప్రభుత్వం గుర్తించిందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పీవీ ఎంపికి ద్వారా భారతరత్న బిరుదుకే వన్నె వచ్చిందని తెలిపారు. పీవీ నరసింహారావు తన మేధస్సుతో దేశానికి మేలు చేశారూర్చారని, అనర్థంగా 14 భాషలు మాట్లాడే జ్ఞాని పీవీ అని స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు.

అట్టహాసంగా ఆడుదాం - ఆంధ్ర క్రీడా సంబరాలు

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న, శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఇతర అధికార, రాజకీయ ప్రముఖులతో కలిసి జాతీయ పతాకాన్ని, శాప్ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. క్రీడాకారులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. శాప్ అధికారులు తయారు చేసిన ప్రత్యేక ప్రకటనను చదవటం ద్వారా ఆడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడలు ఫిబ్రవరి 9వ తేదీ నుంచి విశాఖపట్టణం మహా నగరం వేదికగా అరంభమవుతున్నాయని క్రీడాకారుల కేరింతలు, హర్షధ్వనాల మధ్య రైల్వే మైదానంలో మంత్రి ఆర్.కె. రోజా ప్రకటించారు. అనంతరం అధికారులతో కలిసి 26 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి ఆర్.కె. రోజా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. వారిలో ఉత్సాహం నింపారు. ఆడుదాం - ఆంధ్ర అనేది అందరి ఆట బంగారు భవిష్యత్తుకు బాట దాగి ఉన్న టాలెంట్‌ను వెతికి తీసే వేట అని ఉత్తేజ భరితంగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేసిందని, క్రీడాకారులకు ఉన్నతమైన స్థానం కల్పించిందని పేర్కొన్నారు. 15,400 సచివాలయాల పరిధిలో వివిధ దశల్లో ఆడుదాం - ఆంధ్ర ద్వారా ఎంతో మందిని ఈ క్రతువులో భాగస్వామ్యం చేశామని గుర్తు చేశారు. క్రీడాకారులు తమ ఆటపై ఫోకస్ పెట్టాలని, ఉన్నత స్థానాలకు చేరుకునే వరకు విశ్రమించవద్దని మంత్రి రోజా సూచించారు. అందరి లక్ష్యం గెలుపే కావాలని, ఆ దిశగా నిరంతరం శ్రమించాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా ఆడుదాం - ఆంధ్రలో పోటీ పడుతూ తమ నైపుణ్యాన్ని చాటిచెప్పటం అందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేదికగా ఆడే ప్రతి క్రీడాకారుడి గెలుపు, ఒక ఊరు గెలుపు, ఒక నియోజకవర్గం గెలుపు, ఒక జిల్లా గెలుపు, ఒక రాష్ట్రం గెలుపు అని మంత్రి ఉద్ఘాటించారు. క్రీడాకారులకు అన్ని రకాలుగా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి సహకారం ఉంటుందని, ఇప్పటికే క్రీడా రంగానికి ప్రాధాన్యం ఇస్తూ ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని, చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. క్రీడాకారులకు ఏదొక విధంగా సహాయం చేయాలని, తోడ్పాటు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ పరితపిస్తుంటారని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి : బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ఆడుదాం - ఆంధ్ర వేదికగా క్రీడాకారులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పేర్కొన్నారు. పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, చిన్నచిన్న కామెంట్లను పరిగణనలోకి తీసుకొని కుంగిపోవద్దని సూచించారు. జీవితంలో గెలుపోటములు సహజం వాటి గురించి అతిగా ఆలోచించి ఒక్కచోటే ఆగిపోవద్దని హితవు పలికారు. ఆడుదాం - ఆంధ్ర అనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచిని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. హార్డ్ వర్క్ విజయానికి తొలి మెట్టు కష్టం ఇలువ తెలుసుకున్న రోజు విజయాలు వాటంతట అవే వస్తాయని క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఆడుదాం - ఆంధ్ర అనేది ఒక అద్భుతమైన సాధనం అని అభివర్ణించారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి : ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న

రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న మాట్లాడుతూ క్రీడాకారులు పోటీ తత్వం అలవర్చుకోవాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. క్రీడాకారులకు మంచి నడవడిక, క్రమశిక్షణ అవసరమని, నిబద్ధతతో ఆడి విజయతీరాలకు చేరుకోవాలన్నారు. క్రీడాకారులు నిజాయితీగా ఆడాలని, ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంపైర్లు నిర్ణయమే తుది నిర్ణయమని దాన్ని క్రీడాకారులెవరూ ధిక్కరించరాదని ఈ సందర్భంగా హితవు పలికారు. అంపైర్లు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించి క్రీడలను సజావుగా నిర్వహించాలని చెప్పారు.

రూ.120 కోట్లతో క్రీడా సంబరాల నిర్వహణ : శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర

క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంటుంది, దానిలో భాగంగా రూ.120 కోట్లు కేటాయించి ఆడుదాం - ఆంధ్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర పేర్కొన్నారు. డిసెంబర్ 26, 2023న ఆరంభమైన క్రీడలు 41 రోజుల నుంచి నిరంతరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నెల 13వ తేదీన విశాఖపట్టణంలోని డా. వైస్సార్ క్రికెట్ స్టేడియంలో ముగింపు వేడుకలు ఉంటాయని చెప్పారు. ఆడుదాం - ఆంధ్ర క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 37.35 లక్షల మంది రిజిస్టర్ చేసుకోగా అందులో 13.77 మంది మహిళా క్రీడాకారులు ఉండటం విశేషమని అన్నారు. ఎంపికైన ఐదు క్రీడాంశాల్లో గ్రామ, వార్డు సచివాలయాల్లో 3.30 లక్షల జట్లు, మండల స్థాయిలో 1.24 లక్షల జట్లు, నియోజకవర్గ స్థాయిలో 7346 జట్లు, జిల్లా స్థాయిలో 1731 జట్లు పాల్గొన్నాయని వివరించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 3.55 లక్షల మ్యాచ్ లు జరిగాయని వెల్లడించారు. చివరి దశ పోటీలైన రాష్ట్ర స్థాయి క్రీడలు విశాఖపట్టణం వేదికగా ఫిబ్రవరి 09 నుంచి 13వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఎనిమిది వేదికల్లో జరగనున్న ఈ క్రీడల్లో 26 జిల్లాల నుంచి 260 టీములు పాల్గొంటున్నాయని శాప్ ఎండీ వివరించారు. ఇప్పటి వరకు జరిగిన క్రీడల్లో విజేతలకు రూ.12 కోట్లతో బహుమతులు అందజేశామని, రాష్ట్ర స్థాయి విజేతలకు రూ.87 లక్షలతో బహుమతులు అందజేయనున్నామని పేర్కొన్నారు.

విశాఖ మహానగరం చేసుకున్న అదృష్టం : జిల్లా కలెక్టర్

ఆడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడలకు విశాఖ మహానగరం వేదిక కావటం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. ఎన్నో విశిష్టతలకు నిలయమైన విశాఖలో ఆడుదాం - ఆంధ్ర మరొక విశిష్ట అంశంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి మహోన్నతమైన అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇళ్కడ భాగస్వామ్యమై విజేతలుగా నిలిచిన జట్ల సభ్యులకు సీఎస్కే, ఎసీసీ, ప్రాకబడ్డీ, బ్లాక్ హాక్స్, క్రికాంత్, సింధు బ్యాడ్మింటన్, ఖోఖో అసోసియేషన్ల తరఫున ప్రత్యేక శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అందరి సహకారంతో పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరుచు కల్యాణి, డీసీసీబీ ఛైర్మన్ కోలా గురువులు, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, క్రికెట్ జాతీయ క్రీడాకారుడు శ్రీకర్ భరత్ ఇతర రాజకీయ ప్రముఖులు, అధికారులు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆంధ్రా యువతకు అవకాశాల వేదిక

ప్రజాశీకలను ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాలు యువత మరియు రైతులకు సాధికారత కల్పించడానికి మరియు ఆంధ్రప్రదేశ్, భారతదేశంలో రాబోయే 2024 సంబంధించిన ఎన్నికలలో సమాచారంతో కూడిన ఎంపికలు చేయడం గురించి వారికి అవగాహన దోహద పడతాయి అని చెప్పారు.

సదస్సు ముఖ్యాంశాలు:

భవిష్యత్ నాయకులకు సాధికారత: మన రాష్ట్ర యువత సాధికారత కోసం డా॥ గేదెల శ్రీనుబాబు రూపొందించిన విజన్ వివరించారు.

సవాళ్లు, వాటిని అధిగమించడం: విశాఖ ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి డా. గేదెల శ్రీనుబాబు ఈ స్ఫూర్తిదాయక సదస్సుకు చొరవ తీసుకున్నారు.

యువత సాధికారతతో ఆర్థిక అభివృద్ధి సాధ్యమని సదస్సులో డాక్టర్ గేదెల శ్రీనుబాబు పిలుపునిచ్చారు.

ఆర్థిక శ్రేయస్సు కోసం ఒక నినాదం: విశాఖ నగరం 100-బిలియన్ ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణాన్ని ప్రోత్సహించేందుకు సిద్ధమవుతోంది.

అవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహించడం: ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థిక వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఉన్న అవకాశాలపై డా॥ గేదెల శ్రీనుబాబు తన మనసులోని అభిప్రాయాలను వివరించారు.

సదస్సుకు విశాఖపట్నం నుంచే కాకుండా ఉత్తరాంధ్రలోని పలు ఇంజనీరింగ్, ఇతర కళాశాలల నుంచి 10,000 మందికి పైగా విద్యార్థులు, పెద్ద సంఖ్యలో యువత హాజరై డా॥ శ్రీనుబాబు ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించారు.

మనముందున్న లక్ష్యాలు: యువత మార్పును సాధించగల శిల్పులు. స్థానికంగా వారికి అవకాశాలను సృష్టించడానికి, సమీకృత ఆర్థిక వృద్ధి కోసం వారికి అవసరమైన వనరులు, వనరుల కల్పించడం అత్యవసరం." - డాక్టర్ శ్రీనుబాబు గేదెల "విశాఖపట్నం బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి అవసరమైన అన్ని సామర్థ్యాలను కలిగి ఉంది. అందుకు మన యువతే చోదక శక్తి కావాలి." డాక్టర్ శ్రీనుబాబు గేదెల "డిజిటల్ యుగంలో నిరంతర అభ్యసనం అనేది విజయానికి కీలకం. మారుతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవడం ద్వారా, మన యువత నూతన ఆవిష్కరణలకు నాయకత్వం వహించడంతోపాటు, ఆర్థిక పురోగతికి చేయూతనందించగలుగుతారు."-

డాక్టర్ శ్రీనుబాబు గేదెల యువతలో ఆలోచనలు రేకెత్తించిన ప్రసంగం:

స్థానిక ఉపాధికి ఊతం: విశాఖ, చుట్టుపక్కల ప్రాంతాల్లో స్థిరమైన ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో యువత సామర్థ్యాలను ప్రోత్సహించాలని డా॥ గేదెల శ్రీనుబాబు పిలుపునిచ్చారు.

100-బిలియన్ ఆర్థిక వ్యవస్థ దిశగా విశాఖ: విశాఖపట్నానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు తేవడం, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో యువత కీలక పాత్రను వివరించేలా సదస్సు నిర్వహించారు.

నూతన సాంకేతికతకు సన్నద్ధం: రాబోయే డిజిటల్ విప్లవం కోసం యువతను సిద్ధం చేయడంలో మెళకువలను వివరించారు.

విశాఖలో పారిశ్రామిక వృద్ధికి ప్రోత్సాహం: అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రంగం మరింత వృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానంతో స్థానిక యువతను సన్నద్ధం చేయడం చర్చించారు.

నిపుణులను తీర్చిదిద్దడం: దేశంలోని యువతలోని నైపుణ్యాలను గుర్తించడానికి, వారిని మరింత శక్తివంతం చేయడానికి యంగ్ థింకర్స్ ఫోరమ్ను ఒక వేదికగా వివరించారు. నాయకత్వ అభివృద్ధి: వినూత్న పరిష్కారాలను కనుగొనడానికి అవసరమైన, అలాగే నాయకత్వం, సంస్థాగత, నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడానికి సదస్సు వేదికైంది.

విశాఖ వేదికగా నిర్వహించిన యువశక్తి సదస్సులో, డా॥ గేదెల శ్రీనుబాబు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగం ముందున్న సవాళ్లు, వాటిని అధిగమించడంపై చేసిన పరిశోధనలను వివరించారు.

అలాగే విశాఖను 100-బిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో యువత పాత్ర ఎంత కీలకమో ఉదహరించారు. విశాఖకు విభిన్న పరిశ్రమలను ఆకర్షించడం, సమృద్ధిగా స్థానికంగా ఉపాధి అవకాశాలను అందించడం, ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేయడంపై చర్చించారు.

ఆర్థిక శక్తి పెంపుదలలో యువతదే కీలక పాత్ర: యువశక్తి సదస్సులో పిలుపునిచ్చిన డా. గేదెల శ్రీనుబాబు

ఆంధ్రప్రదేశ్లు ఆర్థిక కేంద్రంగా నిలబెట్టేందుకు ఆవిష్కరణలు, వ్యవస్థాపకతను పెంపొందించాల్సిన అవసరంపై సదస్సులో డా॥ గేదెల శ్రీనుబాబు ప్రసంగించారు. డిజిటల్ యుగంలో నేటి యువత ముందుండాలని, అందుకోసం అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను నిరంతరం అభ్యసించాలని సూచించారు. అలాగే ఆర్థిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి కొత్త ఆవిష్కరణలలోతో కీలకమని, వాటిపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పిలిచేపాటు మన యువతలో నాయకత్వ లక్షణాలు పెరగాలన్నారు. అందు కోసం యంగ్ థింకర్స్ ఫోరమ్ లాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలన్నారు. విశాఖ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలన్నా, 100 బిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్నా యువతదే కీలక పాత్ర అని డా॥ గేదెల శ్రీనుబాబు పునరుద్ఘాటించారు. సదస్సులో విశాఖతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాల యువత, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 10-02-2024

తెలివితేటలతో చట్టంతో ఆటలు

మన దేశంలో తెలివైనవారి సంఖ్యకు కొదవ లేదు. పరిస్థితులను అనుకూలంగా మార్చుకునే వారు కొందరైతే, చట్టాన్ని, పీఠాలే న్యాయ వ్యవస్థను కూడా అనుకూలంగా మార్చుకునే వారు మరికొందరు. ఏదో విధంగా న్యాయ వ్యవస్థను స్వంత తెలివితేటలతో మాయజేసి ఫలితాలు పొందాలనుకునే ఉద్దండులు మరికొందరు ఉన్నారు. వీరి తెలివితేటలు కారణంగా ఎంతో మంది అమాయకులు బలి అయిపోవిన సంఘటనలు కోకొల్లలు. అనేక సందర్భాలలో దౌర్జన్యం విజయం సాధిస్తుండగా కొన్ని సందర్భాలలో కుట్రలు, కుతంత్రాలు కూడా తమకు అనుకూలమైన ప్రయోజనాలను ఈ వ్యవస్థల ద్వారా పొందుతున్నాయి.

తాజాగా జగన్మోహన్ రెడ్డిపై కోడికత్తితో దాడి చేసిన శ్రీనివాసరావు ఉదంతాన్ని తీసుకుంటే, ఈ కేసులో ముద్దాయి ఉద్దేశం ఏమిటి అనేది ఇంతవరకు బయటకు తెలియలేదు. ముద్దాయి వెనుక ఎవరు ఉండి ఈ దాడి చేయించారో బయటకు రాలేదు. కుట్ర వాస్తవమైనదా? లేక కల్పించబడినదా అనే విషయంలో కూడా వాస్తవం బయటకు రాలేదు. ముద్దాయి తాను ఎంచుకున్న వ్యక్తిని గాయపరిచేందుకు ప్రయత్నించాడా? లేక హత్య చేసేందుకు ప్రయత్నించాడా? అందుకు గల కారణాలేమిటి? అనే వాస్తవాలు కూడా బయటకు రాలేదు. అసలు ముద్దాయి నేరాన్ని అంగీకరించాడా? లేక జరిగిన సంఘటనకూ తనకూ సంబంధం లేదని ఖండిస్తున్నాడా అనేది కూడా బయటకు రాలేదు.

ఈ కేసు చాలా విచిత్రంగా ఐదేళ్ళుగా కొనసాగుతూ ముద్దాయి నిరాహార దీక్షకు పాల్పడే వరకు సాగదీయబడి ఆఖరికి హైకోర్టులో బెయిలు మంజూరయింది. అసలు ముద్దాయి ఇన్ని సంవత్సరాలు హైకోర్టును ఆశ్రయించకుండా జైలులోనే ఎందుకు జీవితం గడిపాడో మరొక పెద్ద సందేహం. తనపై శ్రీనివాసరావు దాడి చేసినప్పుడు దానిని హత్యాయత్నంగా పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు అప్పుడు బహిరంగంగానే అతడిని క్రమిస్తున్నట్లుగా ప్రకటించి తర్వాత కోర్టుకు హాజరై ప్రాథమిక సాక్ష్యం చెప్పకుండా ఐదేళ్ళపాటు జాప్యం చెయ్యవలసిన అవసరం ఎమొచ్చిందో కనీసం ఆయన సలహాదారులు కూడా ప్రకటించకపోవడం మరో అర్థంకాని ప్రశ్న.

రాజకీయ నాయకులపై దాడులు జరగడం, దానికి సంచలనాత్మకమైన ప్రచారం జరగడం, అనంతరం ఆశించిన ఫలితాలు పొందడం ఒక తెలివైన ప్రక్రియగా అమలు చేయబడుతోంది. గడిచిన ఎన్నికలకు ముందు బెంగాల్‌లో మమతా బెనర్జీ ఒక ఎన్నికల సభలో జరిగిన గలాటా ఆసరాగా తనపై దాడి జరిగినట్లు, కాలు విరిగిపోయినట్లు ప్రకటించి చక్రాల కుర్చీలో ప్రచారం చేసి గెలిచిన తర్వాత నడుచుకుంటూ వెళ్ళి ప్రమాణ స్వీకారం చేశారు. 1983 ఎన్నికలలో ఎన్.టి.రామారావు చిత్తూరు నుండి ఎన్నికలలో ప్రచారం ముగించుకుని చీకట్లో వ్యానుపై కూర్చుని వస్తుండగా రైలు గేటు వద్ద లారీల కొరకు ఉంచబడిన ఇనుపరాడ్డు తగిలిందని, తల పగిలిపోయిందని, పన్నెండు కుట్లు వేశారని హడావుడిగా పత్రికలకు సమాచారం పంపించి మూడవ రోజు నున్నగా నిగనిగలాడే గుండుతో ఎన్నికలలో ఓటు వేశారు. తలపై కుట్లేమైపోయాయనే ప్రశ్న అప్పట్లో సోషల్ మీడియా లేదు కనుక ప్రచారంలోకి రాలేదు. అలాగే తన విజయోత్సవ సభలో లక్షమంది అభిమానుల నడుమ ముఖ్యమంత్రి హోదాలో ఠీవిగా విరాజిల్లుతున్న ఎన్టీఆర్‌ను మల్లెల బాబ్జీ అనే ఒక వీరాభిమాని పరుగుపరుగున వచ్చి చాకుతో ఎన్టీఆర్ బొటన వేలిపై రక్త పరీక్ష కోసం చేసినట్లు చిన్న గాయం చేసి హత్య నేరంపై జైలుకు వెళ్ళి ఎన్టీఆర్ క్రమపణలతో బయటకు వచ్చి ఆకస్మికంగా తనువు చాలించాడు. ఈ మిస్టరీ వెనక హిస్టరీ ఏమిటనేది ఇప్పటికీ ఎవరికీ తెలియదు.

తెలుగు రాష్ట్రాలలో ప్రజలను రాజకీయ నాయకులు చాలా అమాయకులుగా నిర్ధారించుకున్నారు. సానుభూతి మాటలకు, కల్పిత ప్రమాదాలకు వారు తల్లడిల్లిపోతారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణిస్తే ఆయన కుటుంబ సభ్యులకు కనీసం జ్వరం, ఏడ్పు ఏడ్పు జలుబు, రొంప, దగ్గు కూడా రాకపోగా ఆయన మరణవార్త విని ఆయన అభిమానులు మాత్రం వందలాదిగా గుండె ఆగి చనిపోయారు. అయితే అదృష్టమేమంటే వారి హానాన్మరణానికి వైఎస్సార్ ప్రేతాత్మ ఆనందించి కుమారుడి ద్వారా లక్ష రూపాయల చొప్పున నష్ట పరిహారం బటన్ నొక్కకుండా ఇంటింటికీ వెళ్ళి ఇచ్చేలా చేసింది. అలాగే చంద్రబాబుని జైల్లో పెడితే కూడా వారి కుటుంబానికి ఎటువంటి అనారోగ్యమూ చెయ్యలేదు కానీ కొందరు అభిమానులు మాత్రం హఠాత్తుగా మరణించి వారి పార్టీకి ఓట్లు తగ్గిపోయేలా చేసినప్పటికీ దయగల భువనేశ్వరమ్మ వారి ఇళ్ళకు వెళ్ళి పరామర్శించి హితోధిక సాయం అందేలా చేశారు.

ముత్యాల ముగ్గు సినిమాలో ప్రారంభంలోనే రావు గోపాల రావు డైలాగ్ ఒకటి ఉంది - "పచ్చి రుణం తీర్చుకున్నాడురా నారాయుడు" అని.

రైల్వేశాఖ మార్కెట్ సైట్:
www.indianrailways.gov.in పై మరిన్ని వివరాలు కొరకు మా వెబ్‌సైట్ www.ireps.gov.in సందర్శించండి.

ఈ-టెండరు నోటీసు నెం. 428/ టెండర్ఎం/రచనువు/జనవరి

దిగువ పేర్కొన్న పనుల నిమిత్తం తేదీలు మరియు కొరకు 04-03-2024 గం. 15:30 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నాము.

ప.నెం: 01 టెండరు విలువ : 2649 ఎస్‌ఆర్ డివిజన్/ డివిజన్: నాన్-సి- పని వివరణ : పిఎస్‌సి ప్రొఫెంట్ (ఇదు పంతికలుపై స్థిర గర్డరు రీప్లేస్‌మెంట్ చేయుట. అంచనా విలువ: రూ 98040065/- బిడ్ సెక్యూరిటీ: రూ 640200/-

ప.నెం: 02 టెండరు విలువ : 2650 ఎస్‌ఆర్ డివిజన్/ డివిజన్: నాన్-సి- పని వివరణ : sw-I బ్యూ పెదురాణాల్లా- ప్రాణుల్లపురం సెక్షన్‌లో బిరిడ్ స్థితుల వద్ద మరియు sw-II కేరళ/ఇనర్ కాబ్రాలయం కొత్త కాబ్రాలయం నిర్మాణం. అంచనా విలువ: రూ 1251130/- బిడ్ సెక్యూరిటీ: రూ 212600/-

ప.నెం: 03 టెండరు విలువ : 2651 ఎస్‌ఆర్ డివిజన్/ డివిజన్: నాన్-సి- పని వివరణ : పీఆర్‌ఓఎస్- ఎస్‌ఐఎం సెక్షన్‌లో కలింగ్ రోడ్‌పై వద్ద రక్షణ పనులు. (పీఆర్‌ఓఎస్-ఎస్- ఎస్‌ఐఎం సెక్షన్‌లో బుగిడిపోయిన పనులు చేయుట. అంచనా విలువ: రూ 26608545/- బిడ్ సెక్యూరిటీ: రూ 263100/-

ప.నెం: 04 టెండరు విలువ : 2652 ఎస్‌ఆర్ డివిజన్/ డివిజన్: వై-క్లాస్ పని వివరణ : గుంటూరు డివిజన్ యందు ట్రాక్స్‌లో మరమ్మతులతో పెట్రోల్ బిట్రాలతో బహిరుగాలం సీలింగ్ క్రాసింగ్‌లను రీలింగ్‌షెడింగ్ చేయుట. అంచనా విలువ: రూ 5776228/- బిడ్ సెక్యూరిటీ: రూ 115500/-

ప.నెం: 05 టెండరు విలువ : 2653 ఎస్‌ఆర్ డివిజన్/ డివిజన్: వై-క్లాస్ పని వివరణ : గుంటూరు డివిజన్ యందు సిగ్నల్ మెంటెనెన్సు లాజిస్టిక్స్ బహిరుగాలం కాలం చెల్లిన బాక్సీ పైర్లను రీలింగ్‌షెడింగ్‌చేయుట. అంచనా విలువ: రూ 1643340/- బిడ్ సెక్యూరిటీ: రూ 32900/-

ప.నెం: 06 టెండరు విలువ : 2654 ఎస్‌ఆర్ డివిజన్/ డివిజన్: క్లాస్ క్లాస్- పని వివరణ : జనవరి డివిజన్ యందు రెండు సంవత్సరములు కాలం పాటు గర్డర్ పంతికలు మరియు వ్రేళ్లకు విర్చుపాంచుట. అంచనా విలువ: రూ 28747902/- బిడ్ సెక్యూరిటీ: రూ 293700/-

1. ఈ-బిడ్డు ఆన్‌లైన్ ద్వారా సమర్పించుటకు చివరి తేదీ : 04-03-2024 గం. 15.30 వరకు పూర్తి వివరములు కొరకు మా వెబ్‌సైట్ www.ireps.gov.in సందర్శించండి.

2. ఏవైనా తదుపరి సమాచారం/సవరణలు మా ఈ వెబ్‌సైట్ www.ireps.gov.in ద్వారా తెలుపబడును.

A0142 డివిజనల్ రైల్వే మేనేజర్, వనరులు, గుంటూరు

టెండరు పూర్తగల/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు రాకెట్టుమెంట్లు రాసేటివిలో కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 13వ తేదీన ఆదుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్టణం రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లికార్జున సంబంధిత ఏర్పాట్లను పరిశీలించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న, శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర, పోలీసు అధికారులతో కలిసి పీఎం పాలెంలోని డా. వైఎస్సార్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను ఆయన శుక్రవారం సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. ముఖ్యమంత్రి స్టేడియంలోకి రాక, క్రీడాకారులతో బృంద చిత్రాలు, ప్రజలతో మేమకం, అభివాదం తదితర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి సాయంత్రం స్టేడియంకు చేరుకొని ముందుగా స్టేడియంలో లోపల ఓపెన్ టాప్ వాహనంపై తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తారని, అనంతరం కామెంట్ రూంకు చేరుకుంటారని ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న కలెక్టర్ కు ఆస్వాదించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. తుది ఆట ముగిసిన వెంటనే స్టేడియం లోపల లేజర్ షో ఉంటుందని, అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడాకారులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడాతారని దానికి తగినట్టుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని ప్రద్యుమ్న కలెక్టర్ తో చెప్పారు. సుదీర్ఘంగా చర్చించుకున్న అధికారులంతా కాసేపు స్టేడియం లోపల పలు చోట్ల సందర్శించారు.

ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లపై రహదారి భవనాల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ పలు సూచనలు చేశారు. విద్యుత్, పోలీసు శాఖ అధికారులతో పలు అంశాలపై మాట్లాడారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సామాన్య ప్రజానీకం వచ్చి ఆటలను ఆస్వాదించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేడియంలోకి ఆ రోజు సుమారు 25వేల పైచిలుకు ప్రజలు వస్తారు కాబట్టి తగిన ఏర్పాట్లు చేయాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు చెప్పారు.

రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న, శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర, డీసీపీ మణికంఠ, రహదారులు భవనాల శాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, జీవీఎంసీ తదితర శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డిని కలిసిన ఎంవీపీ సత్యనారాయణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ని శుక్రవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీపీ సత్యనారాయణ మర్యాదపూర్వకంగా ఆయన చాంబర్లో కలిశారు.

ఆంధ్ర యూనివర్సిటీ లో 308 మంది అల్ హాస్టల్ డైలీ వర్కర్లుగా తక్కువ వేతన కార్మికులుగా పనిచేస్తున్నారని, తద్వారా వారి జీవనోపాధి భారం అవుతుందని ఈ విషయమై తమ దృష్టికి రాగా, కనుక హాస్టల్ రోజువారి వేతన కార్మికులందరినీ కనీస కాలపరిమితి శాశ్వత ఉద్యోగులకు గుర్తించి వారి జీవనోపాధి మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఆంధ్ర యూనివర్సిటీ అన్నారం ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు ఆంధ్ర యూనివర్సిటీలో చాలా కాలంగా దాదాపు 229 మంది AU లో 28 రోజులు ఉద్యోగులకు అతి తక్కువ జీతాలతో జీవనోపాధి కొనసాగిస్తున్నారని, కనుక వారిని కూడా 28 రోజులు ఉద్యోగులను టైం స్కేలు ఉద్యోగులుగా గుర్తించి వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఏయూ వైస్ ఛాన్సలర్‌కు ఎంపీపీ వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఏయూ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

నూకాంబికా ఆలయంలో కొబ్బరి చెక్కల వేలం ద్వారా తొమ్మిది లక్షల 50 వేలు ఆదాయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం నందు చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తల సమక్షం లో, ఈఓ మరియు అసిస్టెంట్ కమిషనర్ బందారు ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం వేలంపాటలు నిర్వహించారు. ఈ నెల తొమ్మిది నుండి సంవత్సరం వరకు భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు ప్రొగుచేసుకొనుటకు, భక్తులు సమర్పించి వొదిలేసిన పప్పులు, గాజులు వగైరాలు సేకరించుకునే హక్కు నకు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించబడ్డాయి. కొబ్బరి చెక్కలు ప్రొగుచేసుకునే హక్కుని 9 లక్షల 50 వేల రూపాయిలకు..పప్పులు, గాజులు తీసుకునే హక్కుని 1లక్ష 30 వేల రూపాయిలకు పెంటకోట ఈశ్వరావు వేలం లో పాల్గొని కైవశం చేసుకున్నారు. అనంతరం దేవస్థాన సిబ్బంది కి 2 జతల యూనిఫామ్ ని చైర్మన్, ఈఓ మరియు ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు,ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవల్లి నర్సింగరావు, పాము అనురాధ నన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, అర్చకులు యనమంత్ర శ్రీనివాసు లు అందజేశారు. అనంతరం అమ్మవారికి అదిబాబు అమావాస్య యాగ్ వారి ఆధ్వర్యంలో ..శ్రీమతి కాంత్రేగుల శ్యామల (శ్యామల క్యాటరర్స్) కుటుంబసభ్యుల చేయూత తో అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించి అమ్మవారికి ఉపారం పెట్టి అనంతరం 1000 మంది భక్తులకు అన్నధాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కంభంపాటి భాను కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఇష్టమైన పరమాన్నం , బూరెలు, అరిసెలు, చక్రపొంగలి, పెరుగు వడ లాంటి పిండివంటలు అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమం లో అదిబాబు అమావాస్య యాగ్ సభ్యులు కాంత్రేగుల సోమేశ్, పెంటకోట దామోదర్,భీశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

22వ వార్డులో ఎంవీపీ సత్యనారాయణకి జననీరాజనాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో ఎంవీపీ సత్యనారాయణ విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జనంలో ఎంవీపీ జనం కోసమే ఎంవీపీ పేరిట చేపట్టిన 22వ వార్డులో పాదయాత్ర కొనసాగించారు. వార్డు అధ్యక్షులు పీతల గోవింద్‌తో ఇంటింటికి వెళ్ళి వార్డులో ప్రజా సమస్యలు, ప్రజలు అవసరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, అలాగే వార్డులో ఉన్న స్థానికులు ఎంవీపీ సత్యనారాయణకి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనుబంధ సంఘాలు, BLAలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

5వ రోజు 11 కిలోమీటర్ల కొనసాగిన ఎంవీపీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గంలో గౌరవనీయులు విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజక వర్గం సమన్వయకర్త ఎంవీపి సత్య నారాయణ పాదయాత్రకు ప్రజలు నిరా జనాలు పలుకుతున్నారు. 35వరోజు శు క్రవారం విశాఖ19,ప వార్డులో జనంలో జనంకోసం 35వ రోజుకు చేరింది.

35వరోజు శుక్రవారం స్థానిక జీవీఎంసీ 19వ వార్డ్, 22 వ వార్డ్ జాలరిపేట, సిద్ధార్థ నగర్, న్యూ రేషవుపాలెం, శివనందపురం, ప్రాంతాలలో వార్డ్‌ల వైసీపీ ఇంచార్జిలు, పీతల గోవింద్ సూరాడ వెంకట లక్ష్మి దాస్‌తో కలిసి, పాదయాత్రగా ప్రతిగడవగడవకువెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎంవిపి సత్యనారాయణ ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఈ సందర్భంగా స్థానిక జీవంసి 19వ వార్డు జాలరి పేటలో జి అమ్మోరు, నూకరత్నం ఇంట్లో మధ్యాహ్న భోజనం చేసి పర్యటించారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఎంవీపీ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందించారని, కుల మత చిచక్షణ లేకుండా కూడా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు 100% అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.

కార్యక్రమంలో వార్డ్ వైసీపీ ఇన్‌చార్జి సూరాడ దాస్, వాడామోదుల గణేష్, 19వ వార్డ్ గ్రామ పెద్దలు తెడ్డు పరనన్న, పూజారి సత్తయ్య, పీతల మహేష్, వి శశకళ, కె.పద్మావతి, శ్యాం, అప్పలరాజు, ఈశ్వరరావు, నాగమణి, శ్రీనివాసరెడ్డి గ్రామ పెద్దలు కన్వీనర్లు అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

రబ్బీ శ్రీదారులకు సెక్షిట్ రిట్స్ అందజేసి ఆదుదాం ఆంధ్ర శ్రీదారులను అభినందించిన ఎంవీపీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కబ్బడ్డి క్రీడ నుండి ఆదుదాం ఆంధ్ర స్టేట్ లెవెల్ వరకు అర్హత పొందిన తూర్పు నియోజవర్గం 18వ వార్డ్ నుండి క్వాలిఫై అయిన క్రీడాకారులకు పార్లమెంట్ సభ్యులు ఎంవీపి సత్యనారాయణ శుక్రవారం విశాఖ లాసన్స్ బే కాలనీ కార్యాలయంలో అభినందనలు తెలియజేస్తూ కిట్స్ అందచేశారు. కార్యక్రమంలో 18 వ వార్డ్ యాత్ వింగ్ వానుపల్లి రాజేష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

అత్యంత ఘనంగా మరిడిమాంబ అమ్మవారి సారే ఊరేగింపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని విజయ రామరాజు పేటలో శ్రీ మరిడిమంబ అమ్మవారి ఆలయం 8 వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారికి మహిళ భక్తులు భారీ ఎత్తున సారి ఊరేగింపు నిర్వహించారు. విజయరామరాజుపేట చుట్టుపక్కల ప్రాంతాల నుండి మహిళలు వివిధ రకాల పిండి వంటలు, స్వీట్లు తయారుచేసి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. సారి ఊరేగింపు అనంతరం మహిళలు పిండి వంటలను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ అళ్ల శివరామ సత్యనారాయణ, కార్యదర్శి పలకా రాము, ఉపాధ్యక్షులు బొట్టాపి అప్పారావు, ట్రెజరర్ పిట్ట బుడ్డేశ్వర రావు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరగకుండా నిఘా పెట్టాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగిందని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కే. అనంతలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాల నివారణకు చేపట్టవలసిన అంశాలపై ప్రధానోపాధ్యాయులకు జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఐసిడిఎస్ ఏఓలు, కమిటీ సభ్యులు నిఘా పెట్టి పోలీసు వారి సహకారంతో వివాహం జరుగకుండా చూడాలన్నారు. "బేటి బచావో బేటి పఢావో" నినాదం పట్ల తల్లిదండ్రులకు ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. డిశ్ డిఎస్ పి డి. రామచార్య మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయించిన వారికి దానికి తోడ్పడిన వారికి న్యాయపరంగా విధించే శిక్షల గూర్చి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సూర్యనారాయణ మాట్లాడుతూ అవసరమైన పిల్లల విషయంలో సిడబ్ల్యూసి ఎల్లప్పుడూ తగు జాగ్రత్తలతో వారిని రక్షణ సంరక్షణ గృహాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

మీ ఇంట్లోనే సహజమైన లిప్ బామ్ చేసుకోండి

స్వయంగా లిప్ బామ్ తయారు చేసుకోండి. చలికాలంలో పెదాల సంరక్షణ కోసం లిప్ బామ్ ఉపయోగించండి. మార్కెట్‌లో కొనుగోలు చేసేవి కాకుండా సహజ ఉత్పత్తులు వాడితే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. ఇంట్లోనే లిప్ బామ్ ఎలా తయారు చేసుకోవాలో ఇక్కడ ఐడియాలు ఉన్నాయి, చూడండి.

చలికాలంలో పెదవులు పగలడం అనేది చాలా సాధారణమైన విషయం. వాతావరణం కాకుండా, పెదవులు పొడిబారడానికి మరో కారణం తక్కువ నీరు త్రాగడం. పెదవులు సహజమైన తేమను కోల్పోయినప్పుడు ఇలా జరుగుతుంది. కాబట్టి పెదాలు సహజమైన రంగుతో అందంగా ఉండాలంటే తగినంత నీరు తాగుతుండాలి. కొన్నిసార్లు నీరు సమృద్ధిగా తాగినప్పటికీ కూడా పెదాలలో పగుళ్లు ఏర్పడతాయి. ఎందుకంటే ఇక్కడ మృదువైన చర్మం ఉంటుంది, ఇలాంటి పరిస్థితుల్లో బయట నుంచి కూడా తగిన సంరక్షణ చర్యలు తీసుకోవాలి.

ఈ చలికాలంలో పెదాల పగుళ్లకు లిప్ బామ్ చక్కని పరిష్కారంగా ఉంటుంది. పెదవులపై లిప్ బామ్ అప్లై చేయడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే మార్కెట్‌లో లభించే లిప్ బామ్‌లలో అనేక రకాల రసాయనాలు ఉంటాయి, వాటి కారణంగా మీ పెదవులు సహజ రంగును కోల్పోవచ్చు, ఆ రసాయనాలు నోటిలోకి వెళ్లినప్పుడు ఏమంత హానికరం కాకపోయినా, శ్రేయస్కరం అయితే కాదు.

లిప్ బామ్ ఎలా తయారు చేయాలి : మీరు ఇంట్లోనే సహజమైన లిప్ బామ్‌ను కూడా తయారు చేసుకోవచ్చు. ఎలా చేయగలమో ఇక్కడ సులభమైన మార్గాలను తెలియజేస్తున్నాము.

బీట్‌రూట్ లిప్ బామ్ : నేచురల్ లిప్ బామ్ చేయడానికి, ముందుగా మీరు బీట్‌రూట్‌ను తొక్క తీసి, ఆ తర్వాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఈ ముక్కలను గ్రైండ్ చేసి, దాని రసాన్ని ఒక స్ట్రైనర్ లేదా గుడ్డ సహాయంతో వడకట్టండి. ఇప్పుడు బీట్‌రూట్ రసాన్ని బాగా మరిగించాలి. ఆపై తర్వాత చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత అందులో అలోవెరా జెల్, కొబ్బరి నూనె కలపాలి. అంతే, బీట్‌రూట్‌తో లిప్ బామ్ సిద్ధం.

మీరు బీట్‌రూట్ లిప్ బామ్ రాసుకుంటే పెదాలకు మంచి రంగు వస్తుంది, పగుళ్లను నివారించవచ్చు. ఈ లిప్ బామ్‌ను ఫ్రిజ్‌లో ఉంచడం ద్వారా ఒక నెల పాటు ఉపయోగించవచ్చు.

రంగులేని లిప్ బామ్ ఎలా తయారు చేయాలి : వేడిని తట్టుకోగలిగే ఒక కంటైనర్ కప్పు తీసుకుని అందులో 1 టీస్పూన్ బీస్వాక్స్ వేయండి. ఇప్పుడు అర టీస్పూన్ నుబెల్లా వేయాలి. ఇది కలిసిన తర్వాత అందులో కొబ్బరి నూనె వేయాలి. దీని తరువాత, మరొక గిన్నెలో నీటిని మరిగించి, అందులో మిశ్రమం ఉన్న కంటైనర్ గిన్నెను ఉంచాలి (డబల్ బాయిలర్ పద్ధతి ద్వారా). మిశ్రమం బాగా కరిగి, ద్రావణంలా మారినపుడు. దీనిని మరొక బాక్స్‌లోకి తీసుకొని చల్లబరిచి, 10 నిమిషాలు ఫ్రిజర్‌లో ఉంచండి. మీ లిప్ బామ్ సిద్ధంగా ఉంది.

ఇన్‌స్టంట్ చట్నీ



ఉదయన్నే ప్రతి ఇంట్లో మొదలయ్యే హడావుడి అల్పాహారం అదేనండీ బ్రేక్ ఫాస్ట్ కోసమే, ఆకలిగా లేకపోయినా, తినాలని లేకపోయినా సరే పల్లి చట్నీ చూడగానే, అందులోనూ దోశ, ఇడ్లీ, వడలకి పల్లి చట్నీ ఉంది అంటే చాలు ఆకలి అదే పచ్చేస్తుంది పిల్లలకి, పెద్దలకి. మరి అంత రుచికరమైన పల్లిల చట్నీ, అదివారం అంటే అంతా ఇంట్లోనే ఉంటారు కాబట్టి తాపీగా చేసుకోవచ్చు.

కానీ అది రోజు అంటే ఇబ్బందే ఒక రకంగా, అందులోనూ జాబ్ చేసే ఆడవాళ్ళు ఉన్న ఇంట్లో అయితే చాలా ఇబ్బందికారంగా ఉంటుంది. ఇటు టిఫిన్లు చేయడం, అటు లంచ్ బాక్స్ కోసం వంటలు, ఈ క్రమంలో ఇంట్లో అల్పాహారం చేయడం అనేది తగ్గుతూ వస్తుంది.

కొంతమందికి టిఫిన్, చట్నీ రెండు చేయడం ఇబ్బందిగా ఉంటుంది. అదే అప్పటికప్పుడు (ఇన్స్టంట్)తేలికగా, గ్రైండ్ చేయాల్సిన పనిలేకుండా చట్నీ అయితే ఇంట్లో ఎవరైనా చేయచ్చు. ఆ ఆలోచనతో వచ్చిందే ఇన్స్టంట్ పల్లి చట్నీ పొడి. ఒక్కసారి చేసిపెట్టుకుంటే, నెలరోజులవరకు ఉంటుంది.

అందులోనూ మామూలుగా చేసే చట్నీ రుచితో మరియు తాజాగా చేసిన అనుభూతిని ఇస్తుంది. మరి ఎందుకింకా ఆలస్యం మీరు ప్రయత్నించండి.

పల్లిలు : ఒక కప్పు, పుట్నాలు: అరకప్పు, ఎండుమిర్చి : 6-8, జీలకర్ర : అర టీస్పూన్, ఆవాలు : అర టీస్పూన్, వెల్లుల్లి : 10 పాయలు, కరివేపాకు : 2 రెమ్మలు, ఉప్పు : తగినంత

తాలింపుకు కావలసినవి :- ఎండుమిర్చి : 3, జీలకర్ర : పావు టీస్పూన్, ఆవాలు : పావు టీస్పూన్, కరివేపాకు : 1 రెమ్మ, పసుపు : చిటికెడు, నూనె : 2 టేబుల్ స్పూన్లు.

తయారీ: కడాయి లేదా నాన్ స్టిక్ పాన్ స్టవ్ పై పెట్టి వేడైన తరువాత పల్లిలు వేసి చిన్న మంట పైన వేయించుకోవాలి.

పల్లిలు దోరగా అయిన తరువాత పుట్నాలు, వెల్లుల్లిపాయలు, ఎండుమిరపకాయలు, జీలకర్ర, ఆవాలు, కరివేపాకు, వేసి కలుపుతూ కరివేపాకు పచ్చిదనం పోయేంతవరకు వేయించుకోవాలి.

చేతితో ఒత్తినవుడు పొడి పొడిగా అయినప్పుడు, స్టవ్ ఆపేసి చల్లపరచుకోవాలి. పల్లిల మిశ్రమం చల్లబడిన తరువాత మిక్సీలో వేసి, పొడిగా చేసుకోవాలి.

తాలింపు కోసం ఒక పెనంలో నూనె పోసి వేడి అయిన తరువాత ఆవాలు, జీలకర్ర, ఎండు మిర్చి, కరివేపాకు బాగా వేగిన తరువాత పసుపు వేసి కలపాలి. స్టవ్ ఆపేసి, ఈ పొపును గ్రైండ్ చేసుకున్న చట్నీ పొడిలో వేసి బాగా కలుపుకోవాలి. ఇందులోనే రుచికి సరిపడా ఉప్పువేసి బాగా కలుపుకుని, గాలి చొరబడని డబ్బాలో పోసి నిలువ చేసుకుంటే నెల రోజుల వరకు తాజాగా ఉంటుంది. మనకు అవసరమైనపుడు, బ్రేక్ ఫాస్ట్ లో ఇడ్లీ, దోశ చేసుకున్నప్పుడు, ఒక గిన్నెలో 4 లేదా 5 స్పూన్ల పొడి తీసుకుని కొద్ది కొద్దిగా నీళ్ళు కలుపుతూ బాగా కలుపుకుంటే చాలా రుచికరమైన ఇన్స్టంట్ చట్నీ రెడీ.

మల్టిగ్రెయిన్ బిస్కెట్స్

పిల్లలను మీకు ఇష్టమైన చిరుతిండి ఏంటి అని అడిగితే వెంటనే వినిపించే పేరు బిస్కెట్స్. ఎక్కువ శాతం పిల్లలు నో చెప్పనుండా తినే స్నాక్స్ కూడా బిస్కెట్టే.

స్కూల్ స్నాక్స్ బాక్స్ ఓపెన్ చేసి చూస్తే 90% అవే కనిపిస్తాయి. ఎందుకంటే పాకెట్ తీసి బాక్స్ లో పెడితే మనకు తేలిక, వాళ్ళు తినను అని మారాం చేయరు.

మరి పిల్లలు ఇంతగా ఇష్టపడే వాటిని ఇంట్లోనే చేసుకోవచ్చు. ఒక పదిహేను నిముషాలు కేటాయించగలిగితే శుభ్రంగా, ఆరోగ్యకరమైన పదార్థాలతో తేలికగా చేసుకోవచ్చు. మల్టిగ్రైన్ గోధుమపిండి ఆరోగ్యానికి మంచిదే, అలాగే బెల్లం లో పిల్లలకి కావాల్సిన ఐరన్ ఉంటుంది. ఈ రోజుల్లో ఎక్కువ మందిలో రక్తహీనత ఉంటుంది. కానీ అది మనం గుర్తించలేకపోతున్నాం. కాబట్టి పిల్లలకి ఇంట్లోనే వారికి ఇష్టమైన బిస్కెట్స్ ని చేసిపెడితే వారు ఆరోగ్యంగా ఉంటారు. మనకు అవి ఎలా చేశారో అన్న టెన్షన్ ఉండదు. ఈ మల్టిగ్రైన్ బిస్కట్స్ చాలా రుచికరంగా ఉంటాయి.

ఎలా చేయాలో చూద్దాం :

మల్టిగ్రైన్ గోధుమ పిండి - రెండు కప్పులు, తరిగిన బెల్లం - ఒక కప్పు, ఉప్పు - చిటికెడు, నీరు - తగినంత, యాలకుల పొడి - పావుస్పూన్, నూనె - వేయించడానికి సరిపడా.

ఒక గిన్నెలో తరిగిన బెల్లం వేసి కొంచెం నీరు పోసి బెల్లం కరిగేంతవరకు వేడిచేయాలి.

ఒక వెడల్పాటి పాత్రలో పిండి తీసుకుని అందులో ఉప్పువేసి కలపాలి. తరువాత కరిగిన బెల్లం నీటిని పోసి చపాతీ పిండిలా కలుపుకోవాలి. పదినిముషాల తరువాత దన్ని ఉండలుగా చేసుకుని ఒక్కో ఉండని చపాతీలా చేసుకుని, దాతుతో అడ్డంగా నిలువుగా, డైమండ్ ఆకారంలో కట్ చేసుకోవాలి. ఒక సన్నని తీగలాంటిది తీసుకొని ఆ డైమండ్స్ మధ్యలో చిల్లులు పెట్టుకోవాలి (క్రాక్‌జాక్ బిస్కట్ లా).

కడాయిలో నూనె పోసి వేడయ్యాక కట్ చేసి పెట్టుకున్న వాటిని వేసి గోధుమ రంగులోకి వచ్చేవరకు వేయించుకుంటే ఆరోగ్యకరమైన బిస్కెట్లు రెడీ.

ఇవి వారం రోజులవరకు నిలువ ఉంటాయి. ఈ బిస్కెట్లని పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు అందరు ఇష్టంగా తింటారు.

బీట్‌రూట్ దోశ

కావల్సినవి: బీట్రూట్ : 1 పెద్దది, దోశ పిండి : తగినంత, అల్లం ముక్క : చిన్నది, వెల్లుల్లి - 10 పాయలు, జీలకర్ర : 1 టీస్పూన్, పచ్చిమిర్చి : 4, ఉప్పు : తగినంత, నూనె / నెయ్యి : తగినంత, తరిగిన పుదీనా : కొద్దిగా

ముందుగా బీట్రూటిని కడిగి చిన్న ముక్కలుగా తరిగి మిక్సి జార్లో వేసి, అందులోనే పచ్చి మిర్చి, జీలకర్ర, అల్లం, వెల్లుల్లి పాయలు, పుదీన, ఉప్పు వేసి ప్యూరీలా గ్రైండ్ చేసుకోవాలి. అవసరమైతే కొన్ని నీళ్ళు కలుపుకోవచ్చు.

ఇప్పుడు దోశపిండిలో గ్రైండ్ చేసుకున్న ప్యూరిని వేసుకుని బాగా కలుపుకోవాలి. పిండి ఎర్రనిరంగులో ఆకర్షణీయంగా మారుతుంది. దోశ పెనం మీద కొంచెం నూనె వేసి నగం కట్ చేసిన ఉల్లిపాయతో రుద్దాలి. ఇలా చేయడం వల్ల దోశలు పెనానికి అంటుకోకుండా చక్కగా వస్తాయి. ఇప్పుడు మంటను హై లో పెట్టి, గరిటెతో దోశపిండి వేసి గుండ్రంగా తిప్పుతూ పెనం అంతా పరుచుకునేట్టు చేయాలి. దోశ చుట్టూ నూనె కానీ నెయ్యి కానీ వేసుకోవాలి. నూనె వేసిన తరువాత మూతపెట్టి, రెండు నిముషాల తరువాత దోశను మడిచి ప్లేట్ లో పెట్టి మీకు నచ్చిన చట్నీతో ఆస్వాదించండి. ఈ బీట్రూట్ దోశలను పుదీనా చట్నీతో కానీ పల్లిల చట్నీతో కానీ వేడి వేడిగా తింటే చాలా రుచికరంగా ఉంటాయి.

చుండ్రు అంటువ్యాధా? తలపై మాత్రమే వస్తుందా?

చుండ్రు.. చాలా మంది వేధించే సమస్య. ఆడ, మగ అని తేడా లేకుండా చాలా మంది చుండ్రుతో ఇబ్బంది పడుతుంటారు. చుండ్రు ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే సమస్య కాదు. కానీ, ఈ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. జుట్టు ముట్టుకున్నా భుజాలపై చుండ్రు పడి అవస్థ పడతారు.

చుండ్రు గురించి చాలా మంది తప్పుగా అనుకుంటారు. సరైన శుభ్రత లేకపోవడం, చుండ్రు ఒకరి నుంచి ఒకరికి వస్తుందని, చుండ్రు వల్ల జుట్టు రాలుతుందని చాలా మంది అనుకుంటారు. మరి అవి అపోహలా, నిజాలా అనేది ఇప్పుడు చూద్దాం.

1. **పరిశుభ్రత సరిగ్గా లేకపోతే చుండ్రు వస్తుంది :** క్రమం తప్పకుండా జుట్టుకు షాంపూ పెట్టుకోవడం వల్ల చుండ్రును అదుపులో ఉంచుకోవచ్చు. క్రమం తప్పకుండా జుట్టు కడుక్కోవడం వల్ల జుట్టుకు మంచి పరిశుభ్రత లభిస్తుంది. అయితే చుండ్రు రావడానికి చాలా కారణాలు ఉంటాయి. చుండ్రు రావడానికి జుట్టుకు వాడే నూనె కూడా ఓ కారణం అవుతుంది.

2. **చుండ్రు తలపై మాత్రమే వస్తుంది అనుకోవడానికి వీలులేదు :** తలపై చుండ్రు రావడానికి చాలా అవకాశం ఉంటుంది. అయితే తలపై ఒక్క చోట మాత్రమే చుండ్రు వస్తుంది అనుకోవడం పొరపాటే. చాలా మందికి తలపై చుండ్రు విపరీతంగా వస్తుంది. కొంత మంది వ్యక్తుల్లో కనుబొమ్మలు, చెవులు, ముక్కు చుట్టు కూడా చర్మం నుంచి పొలుసుగా రావడం జరుగుతుంది. ఇది కూడా చుండ్రు అని చాలా మందికి తెలియదు.

3. **చుండ్రు అంటువ్యాధి:** చుండ్రు అనేది ఒకరి నుంచి ఒకరికి వస్తుందని, ఇద్దరు వ్యక్తుల జుట్టు తగిలినప్పుడు చుండ్రు వ్యాపిస్తుందని చాలా మంది అనుకుంటారు. చుండ్రుకు దారితీసే ఫంగల్ బ్యాక్టీరియా ప్రతి ఒక్కరి తలపై ఉంటుంది. అయితే అది వివిధ కారణాల వల్ల ఎక్కువై చుండ్రుగా మారి బయటకు కనిపిస్తుంటుంది.

4. **చుండ్రు వల్ల జుట్టు రాలుతుంది:** జుట్టు రాలడానికి చుండ్రు దారి తీస్తుందని అనుకుంటారు చాలా మంది. నెత్తిపై చుండ్రు చికాకు తెప్పిస్తుంది. దీని వల్ల గోకడం లాంటివి చేసినప్పుడు జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. అలా జుట్టు ఊడిపోతుంది తప్ప చుండ్రు వల్ల జుట్టు రాలడం జరగదు. జుట్టు రాలడానికి ప్రధాన కారణం ఆందోళన, పోషకాలు అందకపోవడం, అనారోగ్య సమస్యలు, కొన్ని రకాల మందుల వల్ల జుట్టు రాలుతుంది.

5. **చుండ్రు, పొడి స్కాల్ప్ రెండూ ఒకటే:** చుండ్రు, పొడి స్కాల్ప్ రెండూ మాడటానికి ఒకేలా ఉంటాయి. కానీ చుండ్రు సాధారణంగా లేత పసుపు, తెలుపు రంగులో ఉండే పెద్ద జిడ్డుగల ఫ్లేక్స్ లా ఉంటాయి. చుండ్రు వల్ల దురద, జిడ్డు, పొలుసులు వస్తుంటాయి. పొడి స్కాల్ప్ వల్ల వచ్చే ఫ్లేక్స్ చాలా చిన్నగా ఉంటాయి. పొడి చర్మం ఇతర శరీర భాగాలపైనా కనిపిస్తుంటుంది. దీని వల్ల నెత్తిపై కూడా పొడిగా ఉండని అనుకోవచ్చు. అయితే దీనిని గుర్తించడం కొద్దిగా కష్టం. వైద్యులు మాత్రం పరీక్షించి గుర్తించగలుగుతారు.

ఈ 10 ఆహారాలను పొరపాటున కూడా ఫ్రిజ్‌లో పెట్టొద్దు

వేసవి కాలంలో ఆహారాలు, కూరగాయలు చాలా త్వరగా పాడైపోతాయి. అవి పాడవకుండా ఉండేందుకు చాలా మంది వాటిని ఫ్రిజ్‌లో పెడతారు. అయితే, కొన్ని పదార్థాలు, కూరగాయలను ఫ్రిజ్‌లో పెట్టకూడదని తెలుసా? అవి ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తరువాత తినడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఫ్రిజ్‌లో నిల్వ చేయకూడని 10 పదార్థాలేంటో ఇవాళ మనం తెలుసుకుందాం.

చపాతీ, రొట్టెలు, బ్రెడ్: బ్రెడ్, రొట్టెలు, చపాతీలు ఫ్రిజ్‌లో నిల్వ చేయకూడదు. ఫ్రిజ్‌లో వాటిని నిల్వ చేయడం వల్ల అవి త్వరగా పాడైపోతాయి. గట్టిగా అవుతాయి.

టొమాటో : టొమాటోలను అన్ని రకాల వంటలలో ఉపయోగిస్తారు. అయితే వాటిని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల రుచి, ఆకృతి రెండూ పాడైపోతాయి.

తేనె: తేనెను ఉపయోగించిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో పెట్టకూడదు. ఎందుకంటే అది ఘనీభవిస్తుంది. దానిలో స్ఫటికాలు ఏర్పడతాయి.

పుచ్చకాయ: పుచ్చకాయ తినేందుకు ఇష్టపడని వారు ఉండరు. అయితే, పుచ్చ కాయను ఎప్పుడూ ఫ్రిజ్‌లో పెట్టకూడదు. దీన్ని ఫ్రిజ్‌లో ఉంచడం వలన అందులోని యాంటీఆక్సిడెంట్లు నశిస్తాయి. అంతేకాదు, రంగు, రుచి కూడా మారుతుంది.

బంగాళదుంప: బంగాళదుంపలను పొరపాటున కూడా ఫ్రిజ్‌లో పెట్టకూడదు. బంగాళదుంపలలో స్టార్చ్ ఉంటుంది. వాటిని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల చక్కెర పరిమాణం పెరుగుతుంది.

ఉల్లిపాయ: ఉల్లిపాయను ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల తేమ చాలా త్వరగా గ్రహించి చెడిపోతాయి.

వెల్లుల్లి: వెల్లుల్లిని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల అది మొలకెత్తుతుంది. దాని రుచి కూడా మారుతుంది. అందుకే వెల్లుల్లిని ఎప్పుడూ ఫ్రిజ్‌లో ఉంచకూడదు.

అరటిపండు: అరటిపండును ఫ్రిజ్‌లో ఎప్పుడూ ఉంచకూడదు. ఎందుకంటే దాని రంగు, ఆకృతి, రుచి త్వరగా చెడిపోతుంది. అరటిపండు బయట నుండి నల్లగా మారుతుంది.

కాఫీ: కాఫీని కూడా ఫ్రిజ్‌లో ఉంచకూడదు. అది ఫ్రిజ్‌లోని తేమను గ్రహించి గట్టిపడుతుంది. కాఫీ రుచి కూడా క్షీణిస్తుంది.

ఆలివ్ నూనె : ఆలివ్ నూనెను ఫ్రిజ్‌లో పెట్టొద్దు. అది గట్టిపడుతుంది. దానిలో స్ఫటికాలు ఏర్పడతాయి.

చిన్న వయస్సులో దంతాలు బలహీనంగా ఉన్నాయా? ఈ విటమిన్ లోపం కావచ్చు!

ప్రస్తుతం చాలా మంది చిన్న వయసులోనే పంటి నొప్పి సమస్యను ఎదుర్కొంటున్నారు. మీరు 20, 30 సంవత్సరాల మధ్య ఉన్నప్పటికీ, మీరు మీ దంతాలలో నొప్పి లేదా అసౌకర్యాన్ని అనుభవిస్తున్నప్పటికీ, దానిని అస్సలు విస్మరించవద్దని నిపుణులు..

ప్రస్తుతం చాలా మంది చిన్న వయసులోనే పంటి నొప్పి సమస్యను ఎదుర్కొంటున్నారు. మీరు 20, 30 సంవత్సరాల మధ్య ఉన్నప్పటికీ, మీరు మీ దంతాలలో నొప్పి లేదా అసౌకర్యాన్ని అనుభవిస్తున్నప్పటికీ, దానిని అస్సలు విస్మరించవద్దని నిపుణులు సూచిస్తున్నారు. మీ శరీరంలో విటమిన్ డి లోపించిందనడానికి ఇవి సంకేతాలు. దంతాలకు ఎముక మద్దతు ఇస్తుంది. ఎముకలు బలహీనపడినా లేదా చిగుళ్లలో సమస్య లేదా ఇన్ఫెక్షన్ ఏర్పడినా అది దంతాలపై ప్రభావం చూపుతుంది. చిగుళ్ల ఇన్ఫెక్షన్, ఎముకలు బలహీనపడటం అన్నీ మన దంతాల ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. ఇది సాధారణంగా విటమిన్ డి లోపం వల్ల వస్తుంది. కొన్ని సందర్భాల్లో పేద నోటి ఆరోగ్యం కూడా ప్రజల దంతాలను బలహీనపరుస్తుంది.

దంతాల సంరక్షణ ఎలా ? సీనియర్ వైద్యుల అభిప్రాయం ప్రకారం మంచి దంతాలు ఆరోగ్యానికి, మీ నోటి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అందుకోసం క్రమం తప్పకుండా దంతాలను శుభ్రం చేసుకోవడం, క్రమం తప్పకుండా చెకప్‌లు చేసుకోవడం అవసరం. అంతే కాదు మంచి దంతాల కోసం ఎముకలు కూడా దృఢంగా ఉండాలి. దీని కోసం శరీరానికి తగినంత విటమిన్-డి ఉండాలి. మీ దంతాలు బలహీనంగా అనిపిస్తే లేదా అలా కదులుతున్నట్లయితే మీ శరీరంలో విటమిన్- డి ఉందో లేదో ఖచ్చితంగా చెకప్ చేసుకోవాలి. విటమిన్-డి తక్కువగా ఉంటే ఈ లోపం మీ దంతాలు బలహీనపడటానికి కారణమవుతుందని స్పష్టంగా తెలుస్తుంది. పట్టణ ప్రాంతాల్లో నివసించే చాలా మంది వ్యక్తులు విటమిన్-డి లోపాన్ని ఎదుర్కొంటారు. ఇది వారి దంత ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. అటువంటప్పుడు విటమిన్ చెక్‌తో పాటు శరీరానికి తగినంత కాల్షియం అందుతుందా లేదా అనేది పరీక్షించుకోండి.

ఇంటివద్దకే రేషన్ పంపిణీ

విజయనగరం: ఇంటివద్దకే రేషన్ పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఆదేశించారు. స్థానిక కణపాక సాయినగర్ కాలనీలో ఎండియు వాహనం ద్వారా జరుగుతున్న రేషన్ సరుకుల పంపిణీని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రేషన్ సరుకుల పంపిణీపై ఆరా తీశారు. తూకాన్ని, నాణ్యతను తనిఖీ చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న కార్డుల సంఖ్య, ఇస్తున్న సరుకుల గురించి ఆరా తీశారు. వేలిముద్రలు పడకపోతే, ఐరిష్ ద్వారా నిర్ధారించి సరుకులను పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్ ఇచ్చే తేదీని వలంటీర్లు ముందుగానే కార్డుదారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే రేషన్ పంపిణీ జరిగే సమయంలో ఆక్కడ వలంటీర్లు ఉండాలని ఆదేశించారు.

ఈ తనిఖీల్లో జిల్లా పౌర సరఫరా అధికారి కె.మధుసూదన రావు, తాశిల్దార్ రత్నం, సిఎస్‌డిటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణపై అవగాహన

విజయనగరం: శుక్రవారం విజయనగరం జిల్లాలో హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీలు / డేలివరీ అయిన స్త్రీలకు కుటుంబ నియంత్రణ పై అవగాహన కార్యక్రమమును సాథీ ఎన్.జి.ఓ. వారి సహకారముతో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యముతో జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, విజయనగరం నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో డా॥ కే. రాణి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ అధికారి, విజయనగరం వారు మాట్లాడుతూ స్త్రీలు శారీరకముగా మానసికంగా దృఢంగా ఉండాలని, కాన్పుకు, కాన్పుకు దూరం ఉండాలని, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి అవగాహన కల్పించారు. డా॥ అనీల సునందని, మెడికల్ సూపరింటెండెంట్ వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం కాపాడుకుంటూ పిల్లలను కనాలని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని, కుటుంబ నియంత్రన చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ తప్పక చేయించుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు రక్త పరీక్షలు అన్ని చేయించుకోవాలని కోరారు. తదుపరి డా॥ వరలక్ష్మి ఎ.ఆర్.టి వైద్యాధికారి వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీలు క్రమము తప్పకుండా ఎ.ఆర్.టి మందులు వాడాలని, రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అనంతరం జి.కే. చౌదరి, ప్రెసిడెంట్, వి.ఎన్.పి. ప్లస్ వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీలకు, ప్రభుత్వ ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ సేవలు అందించవలాని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్. సాక్షి గోపాల రావు, జిల్లా సూపర్వైజర్, డాప్యూటీ, డీ.వి. సత్యనారాయణ, పి.ఓ.,సాథీ ఎన్.జి.ఓ., మరియు డి.ఎస్.ఆర్.సి., ఎ.ఆర్.టి సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

ఢిల్లీలో విశాఖ ఉక్కు కోసం ఆడారి కిషోర్ కుమార్ దృఢ సంకల్పం

న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయనీయకుండా కాపాడుకున్న తరువాతే ఢిల్లీ నుంచి వెనక్కి వెళ్లాలని తెలుగుదేశం పార్టీ యువనాయకులు ఆడారి కిషోర్ కుమార్ పిలుపు నిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేస్తున్న ఆందోళనకు కిషోర్ కుమార్ సంఘీ భావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రుల హక్కు - మన విశాఖ హక్కుగా మనలో భాగం అయిన స్టీల్ ప్లాంట్ కోసం మెయ్యిరోజుల పాటు ఉద్యమం చేసిన ఉక్కుకార్మికుల సంకల్పం చాలా గొప్పదన్నారు. నాటి ప్రధాని ఇందిరా గాంధీతో పోరాడి సాధించుకున్న ఉత్తరాంధ్రకి చెందిన స్టీల్‌ప్లాంట్ నేడు ప్రైవేటు పరం అయితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి పెంగేలా ఢిల్లీలోనే ఉక్కుకోసం గొప్ప సంకల్పంతో ఆందోళన చేపడుతున్న కార్మికుల కష్టానికి ఫలితం దక్కితీరుతుందన్నారు. ప్రజల మెప్పుకోసం మాట్లాడే ఎంపీలంతా పార్లమెంటు వేదికగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ కాకుండా గట్టిగా అడగాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపైనా ఉందన్నారు. చాలా మంది ఎంపీ కేంద్రానికి వ్యతిరేకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మట్లాడితే వారిపై ఈడి రైడ్లు జరుగుతాయని భయపడుతుంటడం సిగ్గుచేటన్నారు. ఎట్టివరిస్థితుల్లోనైనా స్టీల్ ప్లాంట్ ను రక్షించుకొని ప్రైవేటు పరం కాకుండా ఆడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టీయూసి విల్లా రామ్మోహనరావు, పొరాట జేఏసి అధ్యక్షులు ఆయోధ్య రామ్, సిఐటియు ఆదినారాయణ, ఐఎన్టీయూసి మంత్రి రాజశేఖర్, ఆంధ్రా మేధావుల ఫోరం అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు, సిఐజి మాజీ జెడి లక్ష్మీనారాయణ, సిపిఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు పునర్నిర్మాణం సత్వరం చేపట్టాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వెళ్లే రోడ్డును వెంటనే పునర్నిర్మాణం చేయాలని, భారీ వాహనాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అనకాపల్లి బైపాస్ రోడ్డు వద్దకు రోడ్డు పరిశీలనకు వచ్చిన రోడ్డు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆంజనేయరాజుకి సిపిఎం జిల్లా కమిటీ బృందం కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఏళ్ల తరబడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలకి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని, ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు, సంస్థలు ఏర్పాటు చేసే క్రమంలోనే భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని ముందస్తు ప్రణాళిక లేకుండా చిన్నపాటి ఆర్ అండ్ బి రోడ్ లోనే భారీ వాహనాలు నడుపుతూ ఈ ప్రాంత ప్రజలందరికీ నరకం చూపిస్తున్నారని ఆయన వద్ద ఈ సందర్భంగా సీపీఎం నాయకులు వాపోయారు. సిపిఎంగా ఇప్పటికే అనేక పోరాటాలను నిర్వహించిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు చేయాలని, భారీ వాహనాల నిలుపుదల గడ్డర్లు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ప్రజలందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి రూపకల్పన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు. ఆర్ అండ్ బి ఈ ఇ ని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, జిల్లా కమిటీ సభ్యులు గంటా శ్రీరామ్, వి వి శ్రీనివాసరావు, కాంట్రాక్టుల రామ సదాశివరావు, కర్రి అప్పారావు, ఆళ్ళ మహేశ్వరావు, బుద్ధ రంగారావు, బి.ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని పెదబోడుగల్లం హైస్కూలులో హెచ్. ఎమ్.సి.హెచ్. సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఎ.ఎన్.ఎమ్.టి. అదిలక్ష్మి నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఫాతి మున్సీషా బేగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని అన్నారు. పోషకాహారలోపం, రక్తహీనత, నీరసంగా ఉండడం వంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. శారీరక, మానసిక ఎదుగుదల కలిగి ఉండాలంటే పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. రక్తహీనత కలిగిన పిల్లలు తప్పని సరిగా IFA బరస్ మాత్రలు క్రమం తప్పకుండా వాడాలన్నారు. ఎ.ఎన్.ఎమ్. అదిలక్ష్మి మాట్లాడుతూ నులిపురుగుల సంక్రమణ లక్షణాలను వివరించారు. ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారంగా ఉండడం, కారణం లేకుండా బరువు తగ్గడం వీటి లక్షణాలని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను ఉపయోగించే టప్పుడు గొంతులో ఇరుక్కోకుండా బాగా నమిలి చప్పరించి శుభ్రమైన నీటితో కలిపి త్రాగాలన్నారు. 03-19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను 400 గ్రాముల చొప్పున తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాలీషా మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వి.ఎన్. ఆచార్యులు, ఫల్గుణరావు, కుమారి, చిన్నారావు, శ్రీదేవిలతో పాటు ఆశా సిబ్బంది, మహబూబున్సీషా హాజరయ్యారు.

అసాంఘిక కార్యకలాపాలపై దాడులు చేసిన పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ కె.వి. మురళీ కృష్ణ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, గంజాయి, కొడిపందాలు, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. కోడి పందాలు, జూదం తదితరాలు అరికట్టేందుకు పోలీసులు దాడులు నిర్వహించి 3 కేసులు నమోదు చేసి, 8 మంది నిందితులను అరెస్టు చేసి, రూ.3,140/- నగదు, 2 పందెం కోళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందిపై కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 51 మంది పై కేసులు నమోదు చేశారు.

ఎం.వి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 369 కేసులు నమోదు చేసి, ఈ-చలానాగా రూ.58,845 విధించారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 36 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,02,652 మందితో యాప్‌ను డౌన్లోడ్ చేయించగా, 2,13,784 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

జిల్లా పోలీసులు, సెట్ అధికారులు దాడి చేసి, 19 కేసులు నమోదు చేసి, 18 మంది నిందితులను అదుపులోనికి తీసుకొని, 23 లీటర్ల అక్రమ మద్యం, 19 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని 1,000 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు. రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక గ్రామాలను, పోలింగు కేంద్రాలను సందర్శించాలని అధికారులను ఎస్.పి.మురళీకృష్ణ ఆదేశించారు.

ఫిబ్రవరి 16న రవాణా రంగం బంద్‌ను జయప్రదం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రోడ్డు రవాణా డ్రైవర్లకు ఊరిత్రాడు వంటి సెక్షన్ 106 (1&2), మోటారు ట్రాన్స్‌పోర్టు సవరణ చట్టం 2019, జీవో నెం.21ని రద్దు చేయాలని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్‌లో పన్ను మినహాయింపు ఇవ్వాలని డిమాండ్‌లతో ఫిబ్రవరి 16న రవాణా బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, విశాఖ లారీ ఆపరేటర్స్, క్వారీ లారీ, ఆటో, మోటారు, క్యాబ్, టాటా మ్యాజిక్, వ్యాన్‌లు, లారీ, గ్యాస్ ట్యాంకర్స్, క్రేన్ ఆపరేటర్స్ సంఘాల నాయకులు సదస్సులో పాల్గొని పిలుపునిచ్చారు. ఈ సదస్సు పి.రాజు కుమార్ అధ్యక్షతన జరిగింది. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నరసింగరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్, మోటారు యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, ఆర్‌టిసి నాయకులు అప్పడు, శివ, క్యాబ్ యూనియన్ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాసరావు, లారీ ఆపరేటర్స్ బ్రెజర్ కాశీ విశ్వనాథం, క్వారీ అధ్యక్షులు రమణ, క్రేన్ ఆపరేటర్స్, హైర్‌బస్ నాయకులు అర్జున్ తదితరులు పాల్గొని మాట్లాడారు. పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఈ సదస్సుకు ముఖ్య వక్తగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నరసింగరావు మాట్లాడుతూ రవాణా రంగాన్ని, రోడ్లులను నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ క్రింద ప్రైవేటు వారికి ధారదత్తం చేస్తున్నారు. ఒనర్ కమ్ డ్రైవర్స్‌ను లేకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగమే మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టం, సెక్షన్ 106 (1&2) అనేక దాడులు చేస్తున్నారు. రవాణా రంగంలో అత్యధిక మంది ప్రయాణీకులకు సేవలందించే వారిలో రోడ్డు రవాణా డ్రైవర్లది కీలకస్థానం. ప్రభుత్వాలు ఏ విధమైన సహాయం చేయకపోయినా, తమ సొంత పెట్టుబడితో ప్రైవేటు ఫైనాన్స్

కంపెనీల ద్వారా ఆటో రిక్షాలను కొనుగోలు చేసి, స్వయం ఉపాధిగా జీవనం సాగిస్తున్నారు. ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల అధిక వడ్డీలకు బలైపోతున్నారు. ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోవడంతో స్వయం ఉపాధిగా ఆటోలు నడుపుతూ తమ కుటుంబ పోషణ కోసం ప్రతిరోజు ప్రయాణీకులకు సేవలందిస్తూ చాలీచాలని ఆదాయంతో అర్థాకలితో జీవిస్తున్నారు. కనీసం సహాయం చేయడం మానివేసినా అదనంగా కేసులు, పెనాల్టీలు, జైలు శిక్షలు రద్దు చేయాలని, సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం డ్రైవర్ల మెడకు ఉరితాడు బిగించే విధంగా సెక్షన్‌లు 106 (1) (2) హిట్ అండ్ రన్. చట్టాన్ని 21 డిసెంబర్ 2023న తీసుకువచ్చింది. గతంలో ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యం కారణం అయితే గరిష్టంగా 2 సంవత్సరాలు శిక్ష ఉండేది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన సెక్షన్ 106 (1) (2) ప్రకారం 10 సంవత్సరాల జైలు 7 లక్షల జరిమానా విధించేలా నిబంధనలు తయారు చేసింది. ఇప్పటివరకు ప్రమాదాలు జరిగిన వంటనే స్టేషన్ బెయిల్ తీసుకునే అవకాశం ఉండేది. కొత్త చట్టంలోని నిబంధనల వలన కోర్టులో బెయిల్ కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. జీవో నెం. 21 & 2019 మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టంలో భారీగా పెంచిన జరిమానాలు అమలులోకి వచ్చి 4 సంవత్సరాలయ్యింది. కానీ ప్రమాదాలు తగ్గలేదు సరికదా 2022లో ప్రమాదాలు పెరిగాయని ప్రభుత్వ గణాంకాలే తెలియజేస్తున్నాయి. అందుచేత ప్రమాదాలకు అసలైన కారణాలను పరిష్కరించకుండా శిక్షలు పెంచితే ప్రమాదాలు తగ్గుతాయని చెప్పడం మోసగించడమేనని అనుభవం రుజువు చేస్తున్నది.

రవాణా రంగ కార్మికుల ద్వారా ప్రభుత్వాలకు లక్షల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మోటారు కార్మికుల సంక్షేమానికి ఎటువంటి చట్టం లేకుండా పోయింది. డ్రైవర్లు ఏ విధమైన ప్రమాదానికి గురి అయినా ఆ కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదు. ఆటో డ్రైవర్లు ఇతర రవాణా రంగ కార్మికులకు రక్షణ కల్పించే విధంగా కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాల తరహాలో సమగ్ర సంక్షేమ చట్టాన్ని చేయాలని వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

ప్రతి డ్రైవరు కనీసం రోజుకు 3లీటర్లు నుండి 10లీటర్లు వరకు డీజల్, పెట్రోల్ వినియోగిస్తున్నాము. తక్కువలో తక్కువ 3లీటర్లు అనుకున్న ఒక లీటరుకు ప్రభుత్వం కడుతున్న అన్ని రకాల పన్నులు 48/-రూ.లు వరకు వుంది, అంటే ఒక రోజుకు 144 రూ.లు, నెలకు 5వేలు సంవత్సరానికి 60వేలు పెట్రోలు, డీజల్ వాడడం వలన ఒక డ్రైవర్ పన్నులు కడుతున్నాము. మనము మన కుటుంబ అవసరాలకు కాకుండా ప్రజలు సౌకర్యం కోసం వినియోగిస్తున్నాము. పెట్రోల్‌కు పన్ను మినహాంపు ఇవ్వాలి. అలాగే రవాణా రంగ కార్మికులకు కల్పించే విధంగా సమగ్ర సంక్షేమ చట్టాన్ని చేయాలని, డ్రైవర్లు ఊరిత్రాడు అయిన హిట్ & రన్, మోటారు చట్టం 2019, జీవో నెం. 21 రద్దు చేయాలని, పెట్రోల్, డీజల్ సబ్సిడీ ధరలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2024 ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త ఒకరోజు బంద్‌లో డ్రైవర్లందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ క్షేత్రమ్‌లో శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత వాత్సల్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు చేసారు. శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాసమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ వెంకటేశ్వరస్వామికి స్నపనము, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజి, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

మెడికల్ షాపు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే జోగారావుకు ఆహ్వానం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లాలోనే ప్రప్రథమంగా పార్వతీపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘము ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల ప్రధాన రహదారి రాయగడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి కేంద్రం (మెడికల్ షాపు) వచ్చే సోమవారం ఉదయం తేదీ.12న నూతనంగా ప్రారంభం కానున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావుని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని ఆహ్వాన పత్రికను అందచేసి ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభం చేయాలని కోరుతూ ఆహ్వానం పలికారు పార్వతీపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘము అధ్యక్షులు కాపారపు సత్యనారాయణ, సెక్రెటరీ ఎస్ నారాయణ రావులు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కోట్నీ వీధి పీహెచ్‌సిని సందర్శించిన ఢిల్లీ యూపీహెచ్ఎస్ పరిశీలన బృందం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ కోట్ని వీధి గొల్ల వీధి, అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని (యు పి హెచ్ ఎస్) ను శుక్రవారం ఢిల్లీ యూపీహెచ్ఎస్ పరిశీలన బృందం సందర్శించారు. కేరళ రాష్ట్ర డిఎంహెచ్ఓ పి ఎస్ విద్యాధరన్, నాగల్యాండ్ రాష్ట్ర క్వాలిటీ నోడల్ అధికారి డాక్టర్ నజయా సహిం, యు పి హెచ్ ఎస్ పరిశీలించి ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాట్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశీలన కమిటీ సభ్యులను 84వ వార్డు ఇంచార్జ్ కొరుకొండ రాఘవ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్ర, మరిడిబాంబ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోట్ని శ్రీనివాస్ రావు, కొణతాల సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ నారాయణునికి పంచామృత అభిషేకాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం ప్రాంగణంలో శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నారాయణస్వామికి పంచామృత అభిషేకాలు చేశారు. శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు వాణక్య, శ్రీహర్షల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ వైకుంఠ నారాయణునికి అభిషేకము, అర్చన, ప్రత్యేక పూజలు కావించారు. ఈ ఉత్సవంలో ఎన్సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ నీరజవల్లి దంపతులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరీ నిర్మూలన పై పోస్టర్ ఆవిష్కరణ

1976న బాండెడ్ labour సిస్టమ్ (నిర్మూలన) చట్టం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ దినాన్ని bonded labour abolition day గా గుర్తించి అమలు చేస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకోని బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన వెట్టి చాకిరీ నిర్మూలన పోస్టర్‌ను శుక్రవారం ఎం వి.పి కాలనీలో గల ఎస్.వి.పి.పి.వి.ఎం.సి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీశ్వర రావు, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు విద్యార్థులతో కలసి ఆవిష్కరించారు. నరవ ప్రకాశ రావు మాట్లాడుతూ భారతదేశం శతాబ్దాలుగా ఎదుర్కొంటున్న ప్రబలిన సామాజిక రుగ్మతలలో వెట్టి చాకిరీ లేదా నిర్బంధ కూలీ ఒకటని ఫిబ్రవరి 9న రూపొందించిన చట్టం ప్రకారం వెట్టి చాకిరి విధానాన్ని రద్దు చేసి బలహీన వర్గాల ఆర్థిక మరియు శారీరక దోపిడీని నివారించి నిర్బంధ కూలీలుగా మారిన వారు అప్పులు తిరిగి చెల్లించనక్కరలేదు. చట్టం చేసి నేటికీ 48 ఏళ్ళు పూర్తి అయినను నేటికీ ఈ వ్యవస్థ పరోక్షంగా కొనసాగుతూనే ఉంది అని ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ఈ రుగ్మతను రుపుమాపవలసిన అవసరం ఉంది. చట్టం పై అవగాహన కల్పించడం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నుము అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రియాంక, డాక్టర్ జ్ఞానేశ్వర బాబ్జీ, విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపి ఇన్‌చార్జి బోనెల విజయచంద్రకు గ్రామ సమస్యలను తెలిపిన డోకిశీల గ్రామస్థులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గం పార్వతీపురం మండలం డోకిశీల గ్రామంలో, సమస్యలు వెల్లువెత్తాయి. గత పది రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బోనెల విజయ చంద్ర, గ్రామానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. తాగునీరు చాలా దూరం నుండి తెచ్చుకునే పరిస్థితిపై మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లు పడుతున్న పాట్లు కలచి వేసింది అని బోనెల విజయ చంద్ర అన్నారు. అదే విధంగా గ్రామంలో కాలువలు శుభ్రం చేయక పోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధికారులు స్పందించి చొరవ చూపాలని విజయ చంద్ర అధికారులను కోరారు.

రక్త హీనత నివారణకు డీ వార్మింగ్ డే

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రక్త హీనత నివారణకు నులిపురుగుల నివారణ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను శుక్రవారం జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించారు. గుమ్మలక్ష్మిపురం మండలం బాలేసు పాఠశాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొనగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥ బగాది జగన్నాథ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జి పగడాలమ్మ, మునిసిపల్ కమిషనర్ పి. సింహాచలం పార్వతీపురం పట్టణంలో డీఎంఎ మునిసిపల్ పాఠశాలలో పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారులు వివిధ మండలాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాలు లోపం, ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆయన చెప్పారు. అల్ బెండజోల్ మాత్ర వేయడం ద్వారా రక్త హీనత నివారణ, పోషకాలు గ్రహించడం జరుగుతుందని తద్వారా ఏకాగ్రత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 1 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల లోను, 6 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలలో పంపిణీ జరుగుతుందని ఆయన వివరించారు. 1 నుండి 2 సంవత్సరాల చిన్నారులకు "అర మాత్ర" గుండగా చేసి వేయించడం జరిగిందని, 2 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు "ఒక మాత్ర" బాగా నమిలి మింగించడం జరిగిందని ఆయన వివరించారు.

'16న మాప్ అప్' 16వ తేదీన మాప్ అప్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం వివిధ కారణాల రీత్యా మాత్రలు వేసుకోని వారిని గుర్తించి 16వ తేదీన జరిగే మాప్ అప్ కార్యక్రమంలో వేయించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు డీ వార్మింగ్ డే

1.76 లక్షల మంది విద్యార్థులకు డీ వార్మింగ్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను నిర్వహించుటకు అన్ని సిద్ధం చేసామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥ బగాది జగన్నాథ రావు చెప్పారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 1,75,891 మంది చిన్నారులు, విద్యార్థులకు డీ వార్మింగ్ మాత్రలు వేయుటకు కార్యాచరణ సిద్ధం చేసామని జిల్లా తెలిపారు. చిన్నారులు, విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేసామని అన్నారు. జిల్లాలో 84,426 మంది బాలురు, 88,465 మంది బాలికలు వెరసి 1,75,891 మంది బాలబాలికలు ఉన్నారని తెలిపారు. 4 వందల మిల్లీ గ్రాముల మాత్రలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. 1 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలోను, 6 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలలో పంపిణీ జరుగుతుందని ఆయన వివరించారు. భోజనం అనంతరం మాత్రలు మింగించాలని ఆయన చెప్పారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, మాత్రలు వేసిన అనంతరం ఎటువంటి అనారోగ్యం లక్షణం కనిపించిన వైద్య అధికారులను, వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు.

1 నుండి 2 సంవత్సరాల చిన్నారులకు "అర మాత్ర" గుండగా చేసి వేయించాలి.

2 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు "ఒక మాత్ర" బాగా నమిలి మింగేటట్లు చేయాలి.

నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాలు లోపం, ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆయన చెప్పారు. అల్ బెండజోల్ మాత్ర వేయడం ద్వారా రక్త హీనత నివారణ, పోషకాలు గ్రహించడం జరుగుతుందని తద్వారా ఏకాగ్రత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

16న మాప్ అప్

16వ తేదీన మాప్ అప్ కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు. 9వ తేదీన వివిధ కారణాల రీత్యా మాత్రలు వేసుకోని వారిని గుర్తించి 16వ తేదీన జరిగే మాప్ అప్ కార్యక్రమంలో వేయించడం జరుగుతుందని ఆయన వివరించారు.

ప్రత్యేక ఉపాధ్యాయునికి ఘన సత్కారం



రావికమతం, (విశాఖ సమాచారమ్): ప్రకాశం జిల్లా స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులకు, IERP లకు, రాష్ట్ర కీ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి, వారికి శిక్షణ అందించిన మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడును ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారిణి డీఈఓ, ప్రకాశం జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారిణి సుభద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం అధికారులు మహాలక్ష్మి నాయుడుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మినాయుడు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వివిధ మండలాల్లో భవిత కేంద్రంలో పనిచేస్తున్న ఐ.ఇ.ఆర్.టి.లకు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్య భాగము ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు ట్యాబ్స్ ఉపయోగించి ప్రత్యేక విద్యపై ప్రకాశం జిల్లా సాయిబాబా సెంట్రల్ స్కూల్ నందు ప్రత్యేక శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందనారు. విజన్ 2025 ఇంక్లూజివ్ ఇన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం అధికారులు, ప్రకాశం జిల్లా సహిత విద్యా విభాగం అధికారులు, కీ రిసోర్స్ పర్సన్ సునీల్, స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐ.ఈ.ఆర్.ఏలు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన తీర్థం పుచ్చుకున్న 30 మంది వైసీపీ నాయకులు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో రాంబిల్లి మండలం వెల్లూరు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు శీరా రాంబాబుతో పాటు సుమారు 30 మంది కార్యకర్తలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణెదల నాగబాబు సమక్షంలో ఆయన చేతుల మీదగా జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యలమంచిలి నియోజకవర్గం ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్, ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్, రూరల్ జిల్లా అధ్యక్షులు పంచర్ల రమేష్ బాబు, రాంబిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర, లాలం చందు, పక్కుర్తి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి పాటుపడేది వైసీపీ మాత్రమే

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలంలోని బిఆర్టి కాలనీలో శుక్రవారం జరిగిన వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళ సాధికారత కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. మహిళల అభ్యున్నతి కోసం పాటుపడే ప్రభుత్వం వైసీపీ మాత్రమే అని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గం కసింకోట మండలంలోని ఎ.ఎస్.పేట, నరసాపురం, గొబ్బూరు పాలెంలో అభయాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కసింకోట మండలంలోనీ జుమాదుల పాలెం కొత్తపల్లి బుజ్జి పేట గ్రామ సచివాలయాలను సందర్శించారు.

చంద్రబాబు ఆలోచనేలు ఎప్పుడూ ప్రజల బాగోగుల గురించే : నారా భువనేశ్వరి

నందిగామ: తెదేపా అధినేత చంద్రబాబు ఆలోచనలు ఎప్పుడూ ప్రజల బాగోగుల గురించేనని ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. 'నిజం గెలవాలి' యాత్రలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం కోనాయ పాలెంలో అమె పర్యటించారు. చంద్రబాబు అరెస్టుతో మనస్తాపానికి గురై గుండె పోటుతో మృతి చెందిన వనపర్తి మల్లిఖార్జున కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లిఖార్జున చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తెదేపా అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై మృతి చెందిన వారిలో ఇప్పటి వరకు 60 కుటుంబాలను పరామర్శించానని భువనేశ్వరి తెలిపారు. ఇంకా 160 కుటుంబాలను పరామర్శించాల్సి ఉందని చెప్పారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు తెలుగుదేశం కుటుంబ సభ్యులందరినీ పరామర్శించి ధైర్యం చెప్పాలని తనతో అన్నారని గుర్తుచేశారు. అందుకే 'నిజం గెలవాలి' చేపట్టానన్నారు. రానున్న 50 రోజుల్లో కురుక్షేత్ర మహా సంగ్రామం జరుగుతుందని తప్పకుండా మనమే గెలుస్తామని అమె ధీమా వ్యక్తం చేశారు.

సమాచారం ఇవ్వడంలో జాప్యమెందుకు ?

19లోగా ఇవ్వండి - ఎస్‌సీఐసీ ఆర్.మహబూబ్ బాష ఆదేశాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆర్టీఐ చట్టం అమలుకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వడంలో జాప్యమెందుకు? తక్షణం ఈ నెల 19వ తేదీలోగా దరఖాస్తు దారునికి అందజేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ (ఎస్‌సీఐసీ) ఆర్.మహబూబ్ బాష శుక్రవారం ఆదేశించారు. రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయానికి ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త కాంత్రీగుల వెంకటరమణ ఆర్టీఐ చట్టం పటిష్టత, అమలుకు తీసుకున్న చర్యలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, ప్రతిపాదనలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్‌కు 2017 నుంచి మంజూరు చేసిన నిధులు, ఉత్తర్వులు, వ్యయం కాపీల కోసం దరఖాస్తు చేశారు. ఆర్టీఐ అధికార యంత్రాంగం ఆర్టీఐ సెక్షన్ 6 (1), 19 (1) దరఖాస్తులకు రాష్ట్ర సమాచార కమిషన్ పూర్తిగా స్పందించలేదు. దీంతో రాష్ట్ర సమాచార కమిషన్‌ను కాంత్రీగుల వెంకటరమణ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో వర్చువల్ విధానంలో శుక్రవారం రెండు అప్పీళ్లు (నెం.1252, 1253/ ఎస్‌సీఐసీ- ఆర్ఎంబి/ 2023) ప్రధాన సమాచార కమిషనర్ ఆర్. మహబూబ్ బాష విచారణ చేశారు. దరఖాస్తుదారు కోరిన పూర్తి సమాచారాన్ని 19వ తేదీలోగా అందజేయాలని విచారణలో ఆయన స్పష్టం చేశారు. విచారణలో కమిషన్ పీఐవో పాట్టి దుర్గ పవన్ కుమార్, అప్పీలేట్ అధికారి, న్యాయ కార్యదర్శి జి.శ్రీనువాసులు, అప్పీలు దారు కాంత్రీగుల వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంత్రీగుల వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ఆదర్శనీయంగా ఉండాల్సిన రాష్ట్ర సమాచార కమిషనే ఆర్టీఐ దరఖాస్తులకు సకాలంలో స్పందించకపోవడం విచారకరమన్నారు.

జిందాల్‌తో స్టీల్‌ప్లాంట్ ఒప్పందం రద్దు చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, సొంతగనులు కేటాయించాలని, జిందాల్‌తో చేసుకునుటువంటి ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలో 1044వ రోజు AISF విశాఖ జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు AISF జిల్లా కార్యదర్శి, నాయకులు చరణ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర ఏర్పాట్లను పరిశీలించిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ఎందరో క్రీడాకారులు వస్తున్నందున వారందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని నగర మేయర్ గొలగని హరి వెంకట కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె విశాఖ రైల్వే గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర పర్యాటక సాంస్కృతి శాఖామాత్యులు ఆర్కే రోజా, పలువురు ఐఎఎస్ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగర వేదికగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముగింపు ఉత్సవాలు విశాఖ నగరంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ఎంతోమంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వారందరికీ వసతితో పాటు త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్తు మొదలైనవి కల్పించడం జరుగుతుందన్నారు.

"ఆడుదాం ఆంధ్ర" క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్రామీణ పట్టణ ప్రాంతాలలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం "ఆడుదాం ఆంధ్ర" క్రీడల పోటీలను విశాఖ నగరం వేదికగా నిర్వ హించడం జరుగుతుందని జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆంధ్ర మెడికల్ కాలేజ్ గ్రౌండ్‌లో క్రీడలకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు విశాఖ నగర వేదికగా ఆడుదాం ఆంధ్ర పోటీలో పాల్గొనేందుకు విచ్చేయుచున్న క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్ని సదుపాయాలను ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ఎందరో క్రీడాకారులు నగరానికి వస్తున్నందున వారికి స్వాగతం బోర్డులతో పాటు, సదుపాయాలకు సంబంధించిన సూచిత బోర్డులు, హెర్డింగులు, బిల్ బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అలాగే క్రీడాకారులకు త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్తు సదుపాయం మొదలైన వాటిని ఏర్పాటు చేయాలని, మహిళా క్రీడాకారుల కొరకు ఆంధ్ర యూనివర్శిటీ మహిళా హాస్టల్‌లో ఏర్పాటు చేసిన వసతులలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని జోనల్ కమిషనర్ బంటు సన్యాసి నాయుడును ఆయన ఆదేశించారు.

ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, ప్రధాన వైద్య అధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఏ.ఎం.ఓ.హెచ్ డా.రాజేష్, తాగునీటి విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ పనులు చేపట్టవద్దని విన్నపాలు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ కొరకు సేకరించిన భూములలో ఈరోజు ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధాని విజయవాడ నుండి ఇక్కడ బల్క్ డ్రగ్స్ ఏర్పాటు చేయడానికి వర్చ్యువల్‌గా శంఖు స్థాపన చేస్తారని సమాచారం ఉండటంతో చందనాడ రెవెన్యూ భూములలోకి ఈ ఐదు రెవెన్యూ గ్రామాలు పరిధిలో గల భూములు కోల్పోయిన రైతులు, కూలీలు, మత్స్యకారులు, చేతి వృత్తిదారులకు ఎక్కువ సంఖ్యలో చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇక్కడ కు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ త్రినాథరావు చేరుకున్నారు ఈ సందర్భంగా నాయకులు, నిర్వాసితులు మాట్లాడుతూ సాగు భూములకు, చెట్లకు పూర్తి స్థాయిలో పరిహారం, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ పదిహేను లక్షలు, ఇళ్ళు కోల్పోతున్న వారికి పునరావాసం, ఇరవై ఐదు లక్షలు రూపాయలు ప్యాకేజి చెల్లించాలని, వెంటనే ప్రతీ గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి నిర్వాశితులు సమస్యలు తెలుసుకోవాలని మరియు గ్రామాలు వారీగా ఉన్న సమస్యలు జోనల్ మేనేజర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మాట్లాడుతూ కాగిత రెవెన్యూ పరిధిలోని ఇక్కడ ఇళ్లు కోల్పోయిన కుటుంబాలు వారికి ఇళ్లు స్థలాలు ఇచ్చి పునరావాసం కల్పిస్తామని తెలిపారు, సాగు భూములకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు, గ్రామ సభలు, ప్యాకేజి విషయం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు. అయితే ఈ సందర్భంగా నిర్వాసితులు, నాయకులు మాట్లాడుతూ గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్యాకేజి, పునరావాసం తేల్చే వరకూ ఇక్కడ ఎటువంటి పనులు చేపట్టవద్దని తెలిపారు ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో ప్యాకేజి, పరిహారం చెల్లించే వరకు పోరాటం దఫ దఫాలు ఉధృతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొప్పెనెట్టి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, బుచ్చిరాజుపేట గ్రామ సర్పంచ్ కాళ్ళ క్రిసెవాన్, అమలాపురం గ్రామ సర్పంచ్ పెదపూడి శంకర్రావు, నాయకులు ఆర్. గోవిందరావు, జి.వెంకట రమణ, ఎస్.అప్పల రాజు, పి.గంగరాజు, పి.సత్తిబాబు, ఎస్.గోవింద రావు, బాబ్జీ, ప్రసాద్, శివ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనతో పిల్లల ఆరోగ్యానికి రక్ష : జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥ ఎస్.భాస్కరరావు

విజయనగరం: పిల్లల కడుపులో చేరిన నులిపురుగులను ఒక ఆల్బెండజోల్ మాత్రతో నిర్మూలించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.భాస్కరరావు అన్నారు. నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లల ఆరోగ్యానికి రక్షణ కల్పించవచ్చన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 19 ఏళ్ల లోపు వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చి మింగించే కార్యక్రమం అన్ని విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టారు. నగరంలోని కంటోన్మెంట్ ప్రాంతంలో వున్న నగరపాలక సంస్థ మునిసిపల్ హైస్కూలులో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥ ఎస్.భాస్కరరావు శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. పిల్లల కడుపులో నులిపురుగుల చేరడం వల్ల వారు రక్తహీనత, నీరసం వంటివి ఏర్పడి వారు చదువుపై ఏకాగ్రత, శ్రద్ధ చూపలేరని పేర్కొన్నారు. నులిపురుగులు కడుపులో వుంటే మనం తీసుకొనే ఆహారం వాటికి వెళుతుందన్నారు. పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉత్సాహంగా ఉంటూ వారు తమ చదువుపై దృష్టి కేంద్రీకరించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమం చేపట్టాయన్నారు.

19 ఏళ్ల లోపు వయస్సుగల వారందరికీ ఒకేసారి మాత్రలు మింగించడం ద్వారా ఈ పురుగులను వ్యాప్తిచేసే బాక్టీరియాను నిర్మూలించవచ్చన్నారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ఆహారం తీసుకునే ముందు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం వంట మంచి అలవాట్ల ద్వారా 95 శాతం నోటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చన్నారు.

జిల్లాలో 4,834 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, విద్యా సంస్థల ద్వారా 3.80 లక్షల మందికి ఈ మాత్రలు పంపిణీ చేసి భోజన అనంతరం ఒకేరోజున మింగించే ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో యీ కార్యక్రమం శతశాతం లక్ష్యం మేరకు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో విజయవంతం చేశామని చెప్పారు.

ఆర్.బి.ఎస్.కె. పి.ఓ. డా॥ పి.రవికుమార్, డి.పి.ఆర్.ఓ. డి.రమేష్, ఎం.ఇ.ఓ. సత్యవతి, వైద్యాధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్యాకేజీ పోలవరం పూర్తి చేయడమే మా లక్ష్యం - కొయ్య ప్రసాద్ రెడ్డి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో టి. సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏపీకి వైసిపి ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసిందని అందులో ఉత్తరాంధ్రకు మోసం చేసిందని ఆయన అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గానికి స్థానికులకు సీట్లు ఇవ్వకుండా ఎక్కడ నుంచి తీసుకువచ్చి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నారని ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి స్థానికులు సరిపోరా స్థానికేతర రాజకీయం చేయడం దివంగత నేత రాజశేఖర్ రెడ్డి పోలవరం కాలువ ఆయన ఆకాంక్ష అలాంటి పనులను నిర్వీర్యం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాని లక్ష్యం ఒకటి ప్రత్యేక హోదా అని, రెండు పోలవరం పనులు పూర్తి చేసి రైతులకు నీరు వచ్చే విధంగా సాగునీరు అందించడం అన్నారు. పీసీసీ అధ్యక్షురాలుగా వైస్సార్ తనయ షర్మిలమ్మను నియమించిన దగ్గరనుంచి తెలుగుదేశం వైసిపి పార్టీలకు గట్టి కౌంటర్ ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేడేట శంకర్, గుమ్మెల్ల గోవిందరావు, ప్రగడ చక్రరావు, కాంగ్రెస్ అశావాహ అభ్యర్థి మారుతి, చక్రవర్తి, చిరంజివి, భరత్, తదితరులు పాల్గొన్నారు.

పీవీ నరసింహారావుకు 'భారత రత్న' తెలుగు ప్రజలకు గర్వకారణం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాజీ ప్రధాని పి.వి. నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించడం తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణమని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలిపారు. విలేకర్లతో మాట్లాడుతూ ఒకే నెలలో ఐదుగురు ప్రముఖులకు భారతరత్న ఇవ్వడం చరిత్రాత్మకం. వీరిలో ముగ్గురితో తనకు పరిచయం ఉండటం అమితానందంగా ఉందన్నారు. పీవీ నరసింహారావు, ఎల్.కె. అద్వానీ, వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్‌తో తనకు సన్నిహిత అనుభవాలు ఉన్నాయని చెప్పారు. బీసీ నాయకుడు కర్పూరి ఠాకూర్, రైతు నాయకుడు చరణ్‌సింగ్‌లకు కూడ ఈ గౌరవం దక్కడం విశేషమని అన్నారు.

పివి నరసింహారావుతో దాడి వీరభద్రరావు (ఫైల్ ఫోటో)

పి.వి. నరసింహారావు ఎంత ఉన్నతమైన స్థాయిలో ఉన్నా నాటక రచయితగా తనను ప్రేమించేవారన్నారు. తాను లెక్చరర్‌గా ఉన్నప్పటినుంచి వారితో సాహిత్య సంబంధాలు ఉండేవని చెప్పారు. ఎన్టీ రామారావుకు, పీవీకి రాష్ట్ర ప్రయోజనాల విషయంలో మంత్రిగా సయోద్యతో వ్యవహరించానని అన్నారు. ఎన్టీఆర్ ఇంటికి వారిని విందుకు ఆహ్వానించడంలో ముఖ్యపాత్ర వహించానని అన్నారు. ఇందిరా గాంధీ కుటుంబం లేని ప్రభుత్వాన్ని తాను నడపడానికి సహకరించాల్సిందిగా ఎన్టీఆర్‌కు నా ద్వారా సందేశం పంపడం నామీద వారికున్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. వారు విశాఖ స్టీల్ ప్లాంటుకు వచ్చినపుడు స్టీల్ ప్లాంటుకు తెలుగువారిని పర్యనల్ ఆఫీసర్‌గాను, మేనేజింగ్ డైరెక్టరుగాను నియమించాలని కోరగా అందుకు మంచిగా స్పందించారని అన్నారు. అల్లూరి సీతా రామరాజు హిందీ సీరియల్ దూరదర్శన్ అనుమతి కోసం పంపించానని చెప్పగా, వారు చిన్న స్లిప్ మీద రాసుకుని జేబులో పెట్టుకుని 15 రోజుల్లో అనుమతి ఉత్తర్వులను పంపించడం ఆయన పాలనాదక్షతకు నిదర్శనమని వివరించారు. ఎన్టీఆర్‌కు కళారంగంలో భారతరత్న త్వరలో ప్రకటిస్తారని ఆశిస్తున్నట్టు వీరభద్రరావు అన్నారు.

Sugar Free Fitearly | నడిపయస్సులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశితమైన "ఫిట్ ఎర్లి" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

జిఎస్ఐ సహకారంతో మైనింగ్ రంగం ముందడుగు వేస్తుంది

విజయవాడ, (ఏపీఐబీ): ఖనిజ అన్వేషణ, లోతైన నిక్షేపాలు, ఇంధన రంగంలో నమూనా మార్పు ప్రాధాన్యతను వివరిస్తూ, ఈ రంగంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రధాన పాత్రను పోషిస్తోందని APMDC, VC & MD వి.జి. వెంకట రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజ వనరులు మరియు మైనింగ్ రంగంలో GSI సహకారాన్ని ఆయన ఈ సందర్భంగా కోరారు. డైరెక్టర్, DMG-APగా కూడా వ్యవహరిస్తున్న ఆయన విజయవాడలో గురువారం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా "NGCM డేటా యుటిలిటీ, NGDR పోర్టల్ మరియు ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్"పై నిర్వహించిన వర్క్‌షాప్ లో ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు.

భౌగోళిక శాస్త్రాలు మరియు ఖనిజాల అన్వేషణలో GSI నేషనల్ జియోకెమికల్ మ్యాపింగ్ మరియు నేషనల్ జియోఫిజికల్ మ్యాపింగ్, నేషనల్ ఏరోజియోఫిజికల్ మ్యాపింగ్ వంటి జాతీయ కార్యక్రమాల ద్వారా నిరంతరంగా జియోలాజికల్, జియోకెమికల్, జియోఫిజికల్ బేస్‌లైన్ డేటాను ఉత్పత్తి చేస్తుంది. ఖనిజ అన్వేషణ, ఆరోగ్యం, వ్యవసాయం, అటవీ, విపత్తు నిర్వహణ, పర్యావరణ నిర్వహణ తదితర అనుబంధ రంగాలలో ఈ బేస్‌లైన్ జియోసైన్స్ డేటాను అధికంగా వినియోగిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో వినియోగదారులకు ఈ బేస్‌లైన్ డేటాను అందుబాటులో ఉంచడం వలన మైనింగ్ సామర్థ్యాన్ని మరింత మెరుగు పరుచుకునే అవకాశం ఉందని ఈ వర్క్‌షాప్ ద్వారా వివరించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రయత్నంలో భాగస్వాములుగా వ్యవహరిస్తున్నాయి.

అందుబాటులో ఉన్న జియోసైన్స్ డేటాసెట్‌లు మరియు కొత్త NGDR పోర్టల్ ద్వారా వాటి ప్రాప్యత గురించి వాటాదారులు అందరికీ అవగాహన కల్పించడంతో పాటు డేటా వినియోగం కోసం అప్లికేషనల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న డేటాబేస్ సాంకేతికతలను హైలైట్ చేయడం పై కూడా ఈ వర్క్‌షాప్ ప్రధానంగా దృష్టి సారించింది.

వర్క్‌షాప్‌లో రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, అనుబంధ రంగాలైన ONGC, AMD, IBM, PCCF, వ్యవసాయం, భూగర్భ జలాలు, ఉద్యానవన, కోస్టల్ మైనింగ్, NDRF, DME, APSAC, APSDMA, RINL, DTCP, JSW సిమెంట్స్, స్టీగర్ జియోసైన్స్ మరియు కేంద్ర ప్రభుత్వ శాఖల నుండి అధికారులు, నిపుణులతో పాటూబీ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఆంధ్రా సిమెంట్స్, సాగర్ సిమెంట్స్ మరియు ఆంధ్రా యూనివర్శిటీ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, కెఎల్ యూనివర్శిటీ, ఎస్‌డబ్ల్యుఎల్ యూనివర్శిటీలకు చెందిన ప్యాకల్టీలు, రీసెర్చ్ స్కాలర్‌లు వర్క్‌షాప్ లో పాల్గొనారు.

సిహెచ్. వెంకటేశ్వరరావు, HoD& ADG, SR, GSI మరియు S.N. మహాపాత్రో, DDG, స్టేట్ యూనిట్, ఆంధ్రప్రదేశ్ మరియు కన్వీనర్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రధాని మోడీ తీరును ప్రశ్నిద్దాం రండి!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రధాని మోడీ ఆధ్వర్యంలో ఎన్‌డీఏ ప్రభుత్వం చేస్తున్న అక్కర్యాల్ని దేశ పౌరులుగా అందరం ప్రశ్నిద్దామని ఏఐసీసీ కార్యదర్శి, కమ్యూనికేషన్ విభాగ ఇన్‌చార్జి ప్రణవ్ ఝా కోరారు. అగ్నిపథ్ పేరిట ఉద్యోగాలంటూ నమ్మించి కేంద్ర ప్రభుత్వం చాలా మందిని మోసం చేసిందని, ఈ పోటీల్లో 50మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ నుంచి విశాఖ పర్యటనకు విచ్చేసిన ఆయన నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. దేశంలో అనేక చోట్ల సైన్యం ర్యాలీలు నిర్వహించినా ఇప్పటికే ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారెంతో మంది ఉన్నారన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణాలో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్ పార్టీ ఏపీలోనూ అత్యధిక మెజార్టీ సాధించి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న అకృత్యాల్ని ప్రశ్నించేందుకు రాహుల్ గాంధీ న్యాయ యాత్ర చేస్తొంటే బీజేపీ శ్రేణులు అడ్డుకోవడం దారుణమన్నారు. మణిపూర్ అల్లర్లపై ప్రధాని మోడీ కనీసం మాట్లాడలేదన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులకు మోడీ సమాధానమివ్వాలన్నారు.

ఏపీలో లీడర్‌షిప్ మారాలన్నారు. సామాన్యుల భవిష్యత్తు కోసం ఆలోచించేందుకే కాంగ్రెస్ పార్టీ మోడీ తీరును ప్రశ్నించేందుకు టోల్ ఫ్రీ నంబర్ పెట్టిందని, దేశ పౌరులు తమ అభిప్రాయం వెల్లడిరచాలన్నారు. కార్యక్రమంలో ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వేగి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గొంప గోవింద్, తిలారి సురేష్, ప్రధాన కార్యదర్శి కాకినాడ చినబాబు, పార్టీ నేతలు సింకా, 28 వార్డు ప్రెసిడెంట్ గుర్రం కనకారావు వాసుపల్లి దానయ్య, చెల్లుబోయిన నాయుడు (గాజువాక), అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఆర్మ్డ్ రిజర్వ్స్ సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కైలాస గిరిలో శుక్రవారం స్టాఫ్ పరేడ్ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విచ్చేసిన సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు సారథ్యంలో పరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణారావు ఆధ్వర్యంలో సిబ్బందితో ఎస్పీ కి గౌరవ వందనం చేశారు. పరేడ్‌ను సమీక్షించి సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది ఎంతో శ్రమించి రిపబ్లిక్ డే పరేడ్‌ను నిర్వహించారని అభినందించారు. అదే విధంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది ఎన్నికల నియమావళిని అనుసరించి అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్నారు.

ఎన్నికల విధులలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. చెక్ పోస్టుల వద్ద వాహన తనిఖీలలో డబ్బు, మద్యం, గంజాయి, ఉచిత కానుకలు అరికట్టేందుకు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు.

విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావుకి ప్రశంసాపత్రంతో ఎస్పీ మురళీకృష్ణ సత్కరించారు. జిల్లా ఎస్పీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది గ్రీవెన్స్ విని సానుకూలంగా స్పందించి తగు చర్యలు నిమిత్తం ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వర రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్, రామకృష్ణారావు, వెంకట్రావు మరియు అరవింద్ కిషోర్, అర్ఎస్సైలు ఆదినారాయణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'సైబర్ నేరాలకు అడ్డాగా భారత్'

అయోధ్య రామమందిరం పేరిట కేటుగాళ్ల మాయలు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఇటీవల అయోధ్యలో జరిగిన రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు ఆసక్తిగా వీక్షించాయి. ఈ క్రమంలో దేశంలోనే కాకుండా విదేశాల నుంచి కూడా సైబర్ నేరగాళ్లు ఒక్కసారిగా దాడులకు తెగబడ్డారు. హోం మంత్రిత్వ శాఖలోని అంతర్గత భద్రతా విభాగానికి చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐసీసీసీ), ఇతర విభాగాలు భారత్‌లోని సైబర్ నేరాలపై నిఘా పెట్టారు. నకిలీ QR కోడ్‌లు లేదా వెబ్‌సైట్‌లను సృష్టించి విరాళాలు, రామమందిర్ ప్రసాద్, మొదలేలు, నకిలీ టోకన్‌లను విక్రయిస్తున్న సైబర్ నేరస్థులను నిఘా బృందం మట్టుబెట్టింది. భారత్‌కు వచ్చి సైబర్ మోసాలకు పాల్పడి, కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన ఓ విదేశీయుడిని కూడా అరెస్టు చేశారు. ఫ్యూచర్ క్రైమ్ సమ్మిట్ 2024 సందర్భంగా హోం మంత్రిత్వ శాఖలోని అంతర్గత భద్రతా విభాగం ప్రత్యేక కార్యదర్శి ఎస్.సుందరి నందా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు సమాచారం అందించారు. భారత్‌లో మెరుగైన డిజిటల్ మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని, సైబర్ నేరాలను అరికట్టడానికి నిరంతరం ప్రయత్నాలు జరుగుతున్నాయని, అయితే ఈ మార్గంలో అనేక సవాళ్లు కూడా ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. G-20, ప్రాణ్ ప్రతిష్ఠ సమయంలో, భారతదేశంలో గరిష్ట సంఖ్యలో సైబర్ దాడులు జరిగాయన్నారు. అయితే వాటిని సకాలంలో నియంత్రించామన్నారు. నేడు భారత్‌లో ICCCC, NASSCOM, డేటా సెక్యూరిటీ కౌన్సిల్‌తో పాటు, దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడంలో సైబర్ వారియర్స్ క్రియాశీల పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ఇందులో అత్యధికంగా ఆర్థిక నేరాల కేసులు నమోదవుతున్నాయని వెల్లడించారు. ఆర్థిక సైబర్ నేరాలను నిరోధించడం ద్వారా ఇప్పటివరకు రూ. 1000 కోట్ల మోసం నుంచి ప్రజలను CFCFRMS రక్షించినట్లు పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం వరకు ఈ సంఖ్య రూ.200 కోట్లు మాత్రమే.

అవగాహన కోసం సదస్సు నిర్వహణ

సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, వాటాదారులతో మేధోమథనం చేసేందుకు ఢిల్లీలో రెండు రోజుల ఫ్యూచర్ క్రైమ్ సమ్మిట్ 2024 నిర్వహిస్తున్నారు. ఈ సమ్మిట్‌ను ఫ్యూచర్ క్రైమ్ రీసెర్చ్ ఫౌండేషన్, IIT కాన్పూర్‌కి చెందిన AIIDE COe నిర్వహిస్తోంది. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా సైబర్ నిపుణులు, పలువురు ప్రభుత్వ సంస్థల సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సైబర్ సెక్యూరిటీ టెక్నాలజీపై పనిచేస్తున్న పలు సంస్థలు కూడా ఇందులో పాల్గొన్నాయి. సైబర్ నేరాలను అరికట్టడంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడానికి చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌పై ఉద్ఘాటిస్తూ నేడు ఇది సమిష్టి సమస్యగా మారిందని AIIDE, IIT కాన్పూర్ CEO నిఖిల్ అగర్వాల్ అన్నారు. ఫ్యూచర్ క్రైమ్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు చెందిన శశాంక్ శేఖర్ మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ కంపెనీలతో పాటు ఇతర వాటాదారులందరినీ ఒకచోట చేర్చి వేదికను అందించడం ఈ సమ్మిట్ ముఖ్య లక్ష్యం అన్నారు. తద్వారా భవిష్యత్తులో మరింత సన్నద్ధంగా ఉంటామన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టాలంటే ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ప్రధానం. ఈ కార్యక్రమం ద్వారా పరిష్కారాలు ప్రజల్లోకి వ్యాప్తి చెందుతాయి. తద్వారా వారు మరింత అవగాహనతో ఉంటారు. ప్రభుత్వం కూడా ఈ రంగంలో నిరంతరం మెరుగైన కృషి చేస్తోందని ఆయన అన్నారు.

అందోళన కలిగిస్తున్న గణాంకాలు

సమ్మిట్‌కు వచ్చిన ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ సంతోష్ మెహ్రా మాట్లాడుతూ సైబర్ నేరాల వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఎనిమిది లక్షల కోట్ల డాలర్ల నష్టం వాటిల్లుతుందని, సైబర్ నేరగాళ్లు 1.7 ట్రిలియన్ డాలర్ల అక్రమ సంపాదనను పొందుతున్నారని అన్నారు. కరోనా కాలంలో, ఢిల్లీ సరిహద్దు నుండి యుపి బీహార్‌కు ఉచిత బస్సులు వేసినట్లు ఒక నకిలీ వార్త వ్యాపించింది. దీంతో వేలాది ప్రజలు అప్రమత్తమయ్యారు. ఇది కూడా ఒక రకమైన సైబర్ నేరం. ఈ రూమర్ సోషల్ మీడియా ద్వారా వ్యాపించింది. భారతదేశంలో ఒక్క ఏడాదిలో 14 లక్షల సైబర్ దాడులు జరగగా, అందులో 2 లక్షల దాడులు ప్రభుత్వ సంస్థలపైనే జరిగాయి. ఎన్సిఆర్‌బి గణాంకాలను పరిశీలిస్తే ఒక సంవత్సరంలో 66,000 సైబర్ నేరాల ఎఫిఆర్‌లు నమోదయ్యాయని సంతోష్ మెహ్రా తెలియజేశారు. గత ఐదేళ్ల గణాంకాలను పరిశీలిస్తే మొత్తం 1లక్ష 17వేల కేసులు నమోదైన 1100 మంది నేరస్థులకు మాత్రమే శిక్షలు పడగలిగారు. ఈ విధంగా, సైబర్ క్రైమ్ కేసులలో శిక్షా రేటు కేవలం 2% మాత్రమే. సైబర్ నేరాల బాధితులుగా మారడం ద్వారా దేశంలోని ప్రజలు ఒక్క ఏడాదిలో రూ.4530 కోట్లు నష్టపోయారని, అయితే చాలా తక్కువ కేసుల్లో మాత్రమే రికవరీ సాధ్యమైందన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు లేకపోవడమే దీనికి కారణం. దేశంలోని మొత్తం 16500 పోలీస్ స్టేషన్లలో నేడు 2% సైబర్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, వీటిని కనీసం 10%కి పెంచాలని సంతోష్ మెహ్రా అన్నారు. ఫ్యూచర్ క్రైమ్ సమ్మిట్ 2024కి చేరుకున్న రక్షణ మంత్రిత్వ శాఖ ప్రిన్సిపల్ అడ్వైజర్ లెఫ్టినెంట్ జనరల్ ఎన్‌డి జి ఖండారే మాట్లాడుతూ నేడు దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాల కారణంగా ఆర్థిక నష్టం పెరుగుతోందని అన్నారు. "మనం నేరాలుగా పరిగణించే బయటి దేశాల నుండి వచ్చే సైబర్ దాడులు మన ప్రత్యర్థి దేశాలకు యుద్ధం లాంటివి. మేము సాధికారత కల్పించాలి మరియు ప్రజలకు అవగాహన కల్పించాలి" అన్నారు.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుభప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టా, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676